# విద్యార్థులే ఉపాధ్యాయులు అయినా వేళ

**నీలగిరి వార్త నారాయణఖేడ్ నారాయణఖేడ్,ఫిబ్రవరి 13 :**

ఖేడ్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉన్నతస్థాయి అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహారించారు.చీఫ్ సెక్రటరీగా వి.కీర్తన,విద్యాశాఖ మంత్రిగా మేవీన్,కలెక్టర్ గా మునజ్జ,ఆర్జేడిగా సోబియా,సబ్ కలెక్టర్ గా చందన,డిఈఓ గా జ్ఞానవర్షిత,ప్రధానోపాధ్యాయులుగా స్వాతి,ఆయా సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహారించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖేడ్ ఎస్సై శ్రీశైలం హాజయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..త్వరలో జరుగనున్న 10వ తరగతి పరీక్షలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని,నిరంతర కఠోర శ్రమ ఉన్నత శిఖరాలకు చేర్చుతుంది అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుబూతులు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# విద్యార్థుల యొక్క సృజనాత్మక వెలుగు తీయాలి

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 13 :**

నెక్సాస్ టెక్నో స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫెయిర్ నారాయణఖేడ్: విద్యార్థుల యొక్క సృజనాత్మకను వెలుగు దేశి ఆలోచన విధానం నేటి ప్రపంచానికి ఉపయోగపడే విధంగా ఉండాలని పాఠశాల కరస్పాండెంట్ నరేష్ కుమార్ చారి అన్నారు. పట్టణంలోని నెక్సాస్ టెక్నో స్కూల్‌లో విజ్ఞానోత్సాహాన్ని పెంపొందించే ఉద్దేశంతో సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వివిధ శాస్త్రీయ అంశాలపై రూపొందించిన సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించారు.పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి వనరులు, రోబోటిక్స్, బయాలజీ నమూనాలు మరియు టెక్నాలజీ ఆధారిత మోడళ్లతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రతి ప్రాజెక్టులో విద్యార్థుల ఆలోచనాశక్తి, పరిశోధనా దృక్పథం మరియు ప్రాయోగిక పరిజ్ఞానం స్పష్టంగా ప్రతిబింబించాయి.ఈ సైన్స్ ఫెయిర్‌ను సందర్శించిన తల్లిదండ్రులు, అతిథులు విద్యార్థుల ప్రతిభను మెచ్చుకుని అభినందనలు తెలిపారు. విద్యార్థులు తమ ప్రాజెక్టుల గురించి సమగ్ర వివరణ ఇవ్వడం ఆకట్టుకుంది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కిషన్, ప్రిన్సిపాల్ నిర్మల మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని వినూత్న ఆవిష్కరణలతో ముందుకు రావాలని విద్యార్థులను ప్రోత్సహించారు.




# కామారెడ్డి కలెక్టరేట్ రహదారిపై బైఠాయించిన జర్నలిస్టులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

కౌంటింగ్ కేంద్రంలో జర్నలిస్టులకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని జర్నలిస్టులు ఆరోపించారు. ఈ మేరకు కలెక్టరేట్ రహదారిపై డీపీఆర్వో అధికారి నిర్లక్ష్య వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తూ జర్నలిస్టులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. కౌంటింగ్ ప్రారంభమై గంటన్నర గడుస్తున్నా ఓట్లు లెక్కింపు ప్రక్రియపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయలేదని, కౌంటింగ్ ఏజంట్లతో పాటు జర్నలిస్టులను కూర్చోబెట్టారని మండిపడ్డారు. పిలిచి పాసులిచ్చి అవమానించారని ఆరోపించారు. పాసులు ఉన్న జర్నలిస్టుల పై ఆంక్షలు విధిస్తూ పోలీసులు అడ్డుకోవడాన్ని తప్పుపట్టారు. ఫలితాలకు సంబంధించిన డిస్‌ప్లే ఏర్పాటు చేయలేదని, ఇతరులు చెప్తే ఫలితాలు తెలుసుకునే పరిస్థితి లేదన్నారు. వెంటనే డీపీఆర్వోను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఎన్ని గంటలైనా రోడ్డుపై నుంచి కదిలే ప్రసక్తి లేదని భీష్మించారు. దాంతో పోలీసులు జర్నలిస్టులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినిపించుకోవడం లేదు.



# మందిరం లోట్రస్ట్ సభ్యులు...?

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**



కరీంనగర్ పట్టణంలో ఉన్నటువంటి షిరిడి సాయిబాబా మందిరము దాదాపు కొన్ని సంవత్సరాల నుండి భక్తులతో సందడిగా ఉండే ,కానీ ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది షిరిడి సాయిబాబా మందిరంలో ట్రస్ట్ సభ్యుల అడుగుజాడల్లో నడుస్తున్నదని సామాన్య పౌరుడు పాశం అనూప్ కుమార్ అంటున్నాడు. కొన్ని సంవత్సరాల క్రితం షిరిడి సాయిబాబా మందిరం ప్రభుత్వ భూమిలోనే కట్టినారని సభ్యులు కనుసైగలో నడుస్తుందని అంటున్నాడు. మందిరంపై ఒక వ్యక్తి ఆరోపణ చేయడం ద్వారా ప్రజలు ఆలోచిస్తున్నారు. అసలు ట్రస్ట్ సభ్యులు ఎవరు ట్రస్ట్ సభ్యులుగా ఎందుకు ఎన్నుకున్నారు అసలు ఎంతమంది పనిచేస్తున్నారు. అనే వివరాలు పూర్తిగా ఇస్తానని సామాజిక వ్యక్తి పాశం అనూప్ కుమార్ వెల్లడించాడు.


నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శనివారం
14.02.2026


# తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

## - గట్టి పోటీనిచ్చిన బిఆర్ఎస్- కాంగ్రెస్ కు 19,బిఆర్ఎస్ కు 12, బిజెపి 3, ఎం ఐ ఎం 1, ఇండిపెండెంట్ 1 కైవసం






గెలుపొందిన బిఆర్ఎస్ అభ్యర్థి ఇర్షాద్ ను అభిందిస్తున్న మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



గెలుపు పత్రం అందుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థి నీరజ బాల్ రెడ్డి







**తాండూరు, ఫిబ్రవరి 13 నీలగిరి వార్త :**

తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగింది. బిఆర్ఎస్ పార్టీ గట్టి పోటీ ఇచ్చింది. శుక్రవారం తాండూర్ పట్టణంలోని సెంట్ మార్క్స్ హైస్కూల్లో తాండూర్ మున్సిపల్ ఎన్నికల లెక్కింపు చేపట్టారు. మొదటి నుంచి కాంగ్రెస్, బిఆర్ఎస్ స్థానాలు పోటా పోటీగా గెలుపొందారు. రెండో విడత నుంచి బిఆర్ఎస్ స్థానాలు వెనుకబడుతూ వచ్చాయి. తాండూర్ మున్సిపల్ లో మున్సిపల్లో 36 వార్డులు ఉండగా అందులో కాంగ్రెస్ కు 19,బిఆర్ఎస్ కు 12 స్థానాలు కైవసం చేసుకోగా బిజెపి 3, ఎం ఐ ఎం 1 తోనే సరి పెట్టుకున్నాయి. ఇండిపెండెంట్ అభ్యర్థి ఒకరు గెలుపు సాధించారు.

...............,..........

యాట్రిక్ సాధించిన 12 వార్డు అభ్యర్థి పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి

............... పట్టణంలోని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీరజ బాల్ రెడ్డి మూడోసారి గెలుపు సాధించారు. ప్రజలతో మమేకంగా ఉంటూ అన్ని సమయాల్లో ఆదుకునే వ్యక్తిగా పేరు తెచ్చుకున్న నీరజ బాల్రెడ్డి మరోసారి ఘన విజయం సాధించారు.

.......................

రెండోసారి గెలుపు సాధించిన దీపా నర్సింలు

................ పట్టణంలోని సాయి పూర్ తొమ్మిదో వాడికి చెందిన బిఆర్ఎస్ అభ్యర్థి పట్లలో దీపా నర్సింలు రెండోసారి విజయం సాధించారు. గతసారి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా కొనసాగారు. ఆమె కుటుంబంలో వరుసగా నాలుగో సారి కౌన్సిలర్ గా గెల్పొందినట్లే అయింది.

.......................

ఓటమిపాలైన సీనియర్లు

.....................

ఈసారి జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సీనియర్ నాయకులు ఓటమి చెందారు. పట్టణంలోని 10 వార్డ్ నుంచి బిఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసిన పట్లోళ్ల నర్సింలు ఓటమి చెందారు. అదేవిధంగా 24వ వార్డులో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రికా విజయలక్ష్మి కోడలు నాగలక్ష్మి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అదే వార్డులో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి సావు శ్రీలత ఓటమి చెందారు. వార్డు నెంబర్ 15 లో యాట్రిక్ కౌన్సిలర్ బిఆర్ఎస్ అభ్యర్థి శోభారాణి ఓటమి చెందారు. అదేవిధంగా వార్డ్ నెంబర్ 24 లో బిఆర్ఎస్ అభ్యర్థి పరిమళ ఓటమి చెందారు.

.............

తాండూరు మున్సిపల్లో విజయం సాధించిన వారి వివరాలు.....

1వ వార్డు ధనసిరి నాగలక్ష్మి(బిఆర్ఎస్),2 వార్డు ప్రత్యూష( కాంగ్రెస్),3 వార్డ్ తయ్యబా సుల్తానా (కాంగ్రెస్), 4 వార్డు మెహరున్నీసా (కాంగ్రెస్),5 వార్డ్ జీనత్ బేగం( ఇండిపెండెంట్),6.వార్డ్.అనిల్ (బిఆర్ఎస్),7వ వార్డు ఇర్షాద్(బిఆర్ఎస్),8.వ వార్డ్ జావీద్(బిఆర్ఎస్),9వ వార్డ్ పట్లోళ్ల దీపా నర్సిములు ( బిఆర్ఎస్),10 వ వార్డు అల్లాపూర్ శ్రీకాంత్( కాంగ్రెస్),

11 వార్డు బంటు వేణుగోపాల్ (కాంగ్రెస్),12వ వార్డ్ పట్లోళ్ల నీరజబాల్ రెడ్డి (కాంగ్రెస్),

13 వార్డు కొర్ర సురేష్ (బిఆర్ఎస్),14 వార్డ్ మహియా అంజు( కాంగ్రెస్),

15వ వార్డ్ ఎల్లప్ప( కాంగ్రెస్),

16 వార్డు నారా శ్రీలత (కాంగ్రెస్),17 వార్డు సనా తబస్సుం ( కాంగ్రెస్),

18.వ వార్డ్ మోహిష్ అహ్మద్ ఖాన్ (ఎంఐఎం),19 వార్డు జుంటుపల్లి వెంకట్ (కాంగ్రెస్),

20 వ వార్డు నవీన(బిఆర్ఎస్),

21 వ వార్డ్ సభా ఫాతిమా (కాంగ్రెస్),22 వార్డు రామకృష్ణ (కాంగ్రెస్),23 వ వార్డ్ అంతారం కిరణ్ ( బిజెపి),

24 వ వార్డ్ బాలకృష్ణారెడ్డి (కాంగ్రెస్),25 వ వార్డు నసీరాబాను(బిఆర్ఎస్),

26 వార్డు వైశాలి గౌడ్ (కాంగ్రెస్),27 వార్డు ఉప్పరి స్వరూప( కాంగ్రెస్),28 వార్డ్ నాగారం మల్లేశశీ (బీజేపీ),

29 వార్డు అబ్దుల్ రజాక్ (కాంగ్రెస్),30వ వార్డ్ మెహరాజ్ బేగం( కాంగ్రెస్),

31వవార్డు యోగానంద్ (బిఆర్ఎస్),32 వార్డు ఉమామహేశ్వరి(బిఆర్ఎస్), 33వ వార్డ్ శ్రీకాంత్ రెడ్డి( బీజేపీ),34 వార్డ్ పటేల్ సుప్రిత (బిఆర్ఎస్), 35వార్డు ఆఫ్షమైనా (కాంగ్రెస్),36 వ వార్డ్ రూప పాటిల్ (బిఆర్ఎస్)లు విజయం సాధించారు.

# సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలసిన బి ఆర్ ఎస్ శ్రేణులు

**శేరిలింగంపల్లినీలగిరి వార్త**



సైబరాబాద్ మునిసిపల్ తొలి కమిషనర్ జి సృజన ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు, మహిళా నేతలు శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి , కొండాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ అల్లావుద్దీన్ పటేల్, చారి , లక్ష్మీ, కమల, రాము, షబ్బీర్ , ముఖిద్, కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించగలరని సైబరాబాద్ కమిషనర్ ని కోరిన మిద్దెల మల్లారెడ్డి అందుకు కమిషనర్ స్పందించి శేరిలింగంపల్లి సర్వతోముఖాభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీల నాయకుల సలహా సూచనలు పరిగణలోకి తీసుకుని అభివృద్ధికి అన్నీ విధాల సహకరిస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా వారికి మిద్దెల మల్లారెడ్డి ధన్యవాదాలు తెలియజేసారు.

# అగ్గనూరు బస్వం - అందే మోహన్ లో చాన్స్ ఎవరికి..?

- షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ రేసులో ఇద్దరు
- చైర్మెన్ సీటు సీనియారిటీకా .. యువతకా..?
- అధిష్ఠానం చేతిలో చైర్మన్ పదవి
- యువతకు ప్రాధాన్యత ఇస్తామంటూ ఎమ్మెల్యే శంకర్ స్పష్టీకరణ

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్ నగర్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ఇక చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను ఎవరికి అవకాశం కల్పిస్తారన్న ఉత్కంఠ పార్టీ వర్గాల్లో చెలరేగుతుంది. షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికలలో 28 వార్డులకు గాను 15 స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందని ఉత్కంఠ నెలకొంది. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత అగ్గనూరు బస్వం, మరో యువ నేత యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్ రేసులో ఉండడంతో చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందన్న సస్పెన్స్ కొనసాగుతోంది. శుక్రవారం జరిగిన ఫలితాల వెల్లడి అనంతరం కాంగ్రెస్ కౌన్సిలర్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర పార్టీ ముఖ్య నేతలను కలిసి క్యాంపుకు బయలుదేరి వెళ్లారు. ఈ అంశంపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తమ పార్టీ చైర్మన్ పదవి ఎంపిక వ్యవహారంలో స్థానికుల ఓటర్ల కార్యకర్తల అభిప్రాయం మేరకు అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని పార్టీకి ఒక పద్ధతి నియమం ఉంటుందని దాని ప్రకారమే చైర్మన్ పదవి ఎంపిక ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అయితే యువతకే మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున ఛాన్స్ ఇచ్చామని వారికే ఛాన్స్ ఇస్తామని చెప్పడం వెనుక కూడా కొంత ఆలోచన కొనసాగుతుంది. సీనియర్ నేత అగ్గనూరు బస్వం కుటుంబం గతంలో దశాబ్దాల పాటు ఈ ప్రాంతాన్ని సర్పంచ్ గా, మున్సిపల్ చైర్మన్ గా వారి కుటుంబ సభ్యులు పాలించిన సందర్భం ఉంది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాలపాటు అంటిపెట్టుకొని ఉన్న చరిత్ర అందేమోహన్ కుటుంబానికి ఉంది. ఇప్పటివరకు అందేమోహన్ తాత వెంకయ్య, అందే బాలరాజు, అతని తండ్రి అదేవిధంగా సోదరుడు మొత్తం కుటుంబం కాంగ్రెస్ పార్టీలోనే దశాబ్దాలుగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని అధికారులు ఉన్న లేకపోయినా వారు అలాగే కొనసాగారు. మరోవైపు బస్సు కుటుంబం ఇటువైపు అందేమోహన్ కుటుంబం పార్టీని నమ్ముకుని ఉన్నారు. ఇందులో కేవలం బస్వం సోదరుడు మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం మాత్రం లోగడ టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి తిరిగి పార్టీలోకి వచ్చారు. ఈ ఒక్క మైనస్ పాయింట్ తప్ప పార్టీపరంగా నిబద్ధత నిజాయితీపరంగా చూస్తే అందే మోహన్ సిన్సియారిటీకి సీనియార్టీ కి కూడా ఓ లెక్క ఉందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో ఇబ్బందుల కాలంలో మాజీ చైర్మన్ విశ్వం కుటుంబ సభ్యులు టిఆర్ఎస్ పార్టీలో వలస వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. కానీ అగనూరు బస్వం మాత్రం పార్టీలోనే





కొనసాగారు. బస్వం సిన్సియార్టీ కూడా ఆలోచించాలని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా అందేమోహన్ కు ఉన్న ప్లస్ పాయింట్ రాష్ట్రస్థాయిలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అదేవిధంగా పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా హార్దికంగా తట్టుకొని సేవలు అందించిన ఘనత ఉంది. ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమంలో సొంతంగా ఖర్చు చేసుకొని లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టుకున్న సందర్భంలో కూడా ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ ఇద్దరిలోనే చైర్మన్ పదవి దోబూచులాట ఆడుతుందని ఒకవేళ యువర్ గాళ్లను అధిష్టానం సముదాయించి ఒకరికి చైర్మన్ పదవి మరొకరికి వైస్ చైర్మన్ పదవి ఇచ్చిన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మొదటి నుండి ఈ ప్రాంతంలో మొదటి షాద్ నగర్ పాత మొదటి గ్రామం ఫరుక్ నగర్ కు ఎల్లవేళలా ఒక పదవి ఇస్తారు అదేవిధంగా పట్టణానికి మరో పదవి ఇస్తారు ఇలా రెండు ప్రాంతాలను గౌరవిస్తూ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు కూడా ఇస్తారు మరి ఆ విధంగా ఏమైనా అధిష్టానం ఆలోచిస్తుందా లేదా చూడాలి..

# శ్రీ అష్టలక్ష్మి దేవాలయం లో మహిళలు తో కుంకుమార్చన

**మల్కాజిగిరి నీలగిరి వార్త**



ఆర్కే హెచ్ కాలనీ శ్రీ అష్టలక్ష్మీ దేవాలయంలో ఈరోజు శుక్రవారం సందర్భంగా మహిళా భక్తుల చే సామూహిక కుంకుమ అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని జి ఆర్ టి జువెల్లర్స్ వారు ఘనంగా ఏర్పాటు చేశారు. మాఘమాసం సందర్భంగా నిర్వహించిన ఈ కుంకుమ అర్చనకు అధిక సంఖ్యలో మహిళా భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. దేవాలయ ప్రాంగణం భక్తుల నామస్మరణలు, మంత్రోచ్చారణలతో మార్మోగుతూ అంగరంగ వైభవంగా కుంకుమ అర్చన జరిపించారు. కార్యక్రమంలో సుజాత – జాయింట్ సెక్రటరీతో పాటు ఇతర ప్రముఖులు, మరియు విశిష్ట అతిథులు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరిం చిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# షాద్ నగర్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ దే



**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

లిషాద్ నగర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం.. మున్సిపాలిటి ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ అందుకున్న కాంగ్రెస్ పార్టీ..15 సీట్లు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ..

# శ్రీహరి హర క్షేత్ర దేవస్థానంలో నూతన పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు

- టి పి సి సి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి నీలగిరి వార్త**

కూకట్ పల్లి మూసాపేట భరత్‌నగర్ కాలనీలోని హరి హర క్షేత్ర దేవస్థానంలో నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బండి రమేష్ మాట్లాడుతూ, దేవాలయాల అభివృద్ధి ;ంస్కృతి పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యాల కోసం అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నూతనపాలక మండలి సభ్యులుగా సూర్యనారాయణమూర్తి, బిక్షపతి గౌడ్, సత్యనారాయణ, నాగేంద్రబాబు, వెంకటపతి రాజు, మణెమ్మ తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సదుపాయాల కల్పన, పారదర్శక పరిపాలన కొనసాగించడం తమ ప్రధాన లక్ష్యమని సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు పి. నాగిరెడ్డి మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు మధుసూదనరావు, చెన్న కేశవులు, వెంకట్ యాదవ్, వెంకటేశ్వర్లు, హనుమంత్ రావు, రామకృష్ణ, రాజు, రవి, అప్నా బజార్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# 2 వార్డు కౌన్సిలర్ గా ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి ఘన విజయం

- 2వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి - బిఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 2 వ వార్డు ప్రజలకు నా వార్డు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు 2 వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు నాకోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు ఇక ముందు మీకు సేవ చేస్తానని ఇలాగే నాపై ఎల్లవేళలా ఆశీర్వాదం ఉంచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు నాతో నా 2వ వార్డ్ ప్రజలు కార్యకర్తలు తదితరులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.







# ఎన్నికల కేంద్రం వద్ద ఆందోళన

**తాండూరు, ఫిబ్రవరి 13 నీలగిరి వార్త :**

ఎన్నికల కేంద్రం వద్ద ఆందోళన కొనసాగింది. శుక్రవారం పట్టణంలోని సేంట్ మర్క్స్ హైస్కూల్ లో మున్సిపల్ ఎన్నకల లెక్కింపు కొనసాగింది. మరి కొన్ని వార్డుల లెక్కింపు కొనసాగుతుండగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తన అనుచరులతో లోపలికి వచ్చారని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆందోళన చేశారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఫలితాలు పూర్తిగా వెల్లడి కాకుండానే కౌంటింగ్ జరుగుతుండగా కౌంటింగ్ కేంద్రంలో కి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తన అనుచరులతో వెళ్లడంపై మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తీవ్ర అభ్యంతరం తెలిపారు.కౌంటింగ్ కేంద్రం గేటు ముందు బైటయించి ఆందోళనకు దిగారు.



ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రావడంతో ఆందోళన చేపట్టిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

# మున్సిపల్ ఎన్నికల్లో భారాసకు మంచి ఫలితాలు వచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం

- శేరిలింగంపల్లి బిఆర్ ఎస్ నేత, ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



మున్సిపల్ ఎన్నికల్లో భారాస మంచి ఫలితాలను సాధించిందని శేరిలింగంపల్లి యువ నేత, భారాస పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ అన్నారు. ఈ ఎన్నునికల ఫలితాలు భవిష్యత్ అంతా బి ఆర్ ఎస్ దేనని ప్రజలు కాంగ్రెస్ పార్టీ కీ సంకేతాలు పంపారని అన్నారు. బారాస కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని కితాబిచ్చారు. కాంగ్రెస్, బీజేపీని అడ్డుకున్నామన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి కాంగ్రెస్ పార్టీ కొన్ని చోట్ల గెలిచిందన్నారు. ఈ ఎన్నికల్లో గులాబీ కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని, కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డం పెట్టుకొని చేసిన కుట్రలను తట్టుకొని భారాస 750 పైగా వార్డుల్లో విజయం సాధించిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామన్న ఆయన.. తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని అన్నారు. చాలాచోట్ల అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. డబ్బుతో గెలిచిన ఎన్నికలు ఎప్పటికి నిలబడవన్నారు. వచ్చే హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లోనూ గట్టి పోటీని ఇవ్వడమే కాకుండా అన్ని డివిజన్ లను గెలుచుకునేలా పోరాటం చేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

# అప్పాపూర్ అంగన్వాడి కేంద్రం సందర్శన సిడిపిఓ దమయంతి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 13 నీలగిరి వార్త**

లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రం సందర్శించి అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి పిల్లల పరిశీలించారు రెగ్యులర్ గా పిల్లలు వచ్చే విధంగా చూసుకోవాలని పౌష్టికాహారపు రెగ్యులర్గా ఇవ్వాలని తెలిపారు. అనంతరం బౌరాపూర్ జాతర దగ్గర పరిసరాలను. జాతర ఏర్పాట్లను పరిశీలించారు. వీరి వెంట సూపర్వైజర్ గిరిజ. తదితరులు పాల్గొన్నారు.

# శివ స్వాముల కి అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్

**కూకట్ పల్లి నీలగిరి వార్త.**

దీన్ దయాల్ నగర్ కాలనీ పంచముఖి హనుమాన్ దేవస్థానం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి కార్యదర్శి హరి ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో శివ మాల వేసుకున్న 24 మంది స్వాముల కి శ్రీను నాయక్, బాలు నాయక్ గురు స్వాములు ఆధ్వర్యంలో శివ మాల వేసుకుని 41 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు ఇరుముడి కట్టుకొని శ్రీశైలం వెళుతున్న సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమం జరిపించిన తూము ఎల్లరావు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజ, అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, పుష్ప రెడ్డి, సాయి తులసి,శివ చౌదరి, తూము వినయ్,రజనీకాంత్ ,చిన్నారావు పూజా కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.



# కార్మిక రైతు వ్యతిరేక విధానాలను తక్షణమే రద్దు చేయాలి

- టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను తక్షణమే రద్దు చేయాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతమైందని శీతల రోషపతి తెలిపారు.కార్మికులు,శ్రమజీవులు,రైతులు, ప్రజాసంఘాలు,జాతీయ కార్మిక సంఘాలు ఐక్యంగా నిరసన ర్యాలీలు నిర్వహించాయని,పారిశ్రామిక ప్రాంతాలు, పట్టణాల్లో ఉదయం నుండే కార్మికులు సమ్మెలో పాల్గొన్నారని అన్నారు.ఈ సమ్మెలో ఐ ఎన్ టి యు సి, టి ఎన్ టి యు సి,సి ఐ టి యు, ఏ ఐ టి యు సి,ఐ ఎఫ్ టి యు,హెచ్ ఎం ఎస్, ఎస్ కె యు,ఆటో,ఆర్టీసీ కార్మిక సంఘాలు, క్యాబ్ డ్రైవర్లు,మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీ,ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది,సింగరేణి, ఆరోగ్యశాఖతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన కాంట్రాక్ట్ కార్మికులు వేలాదిమంది పాల్గొన్నారని,సమ్మెను విజయవంతం చేసిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు శీతల రోషపతి.నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించాలని,విత్తన సవరణ బిల్లు రద్దు చేయాలని,ఎల్ ఐ సి లో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నాయకులు వెంకన్న,కుమారి, దుర్గారావు,రామయ్య,నాగరాజు,అజాద్, కుమారి దేవక్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం

- ఐకమత్యంతో పనిచేసిన నాయకులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మున్సిపాలిటీని కైవసం చేసుకుంది. 31 స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. బిఆ ర్ ఎస్ పార్టీ 11 స్థానాలు గెలుచుకోగా బిజెపి ఒక స్థానం, ఇండిపెండెంట్లు ఐదు స్థానాల్లో గెలుపొందారు. మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఈ ఎన్నికల్లో కలిసి ప్రచారం చేయడంతో పార్టీ శ్రేణులు ఉత్సాహంతో పని చేశారు. డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ లు పార్టి విజయానికి ప్రణాళికలు రచించారు. కాంగ్రెస్ లో విభేదాలు లేవని తామంతా ఒక్కటేని వారు ప్రతి వార్డులో ప్రచారం చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చిందని చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ సూర్యాపేటను అభివృద్ధి పథంలో నడిపిస్తామని వాగ్దానం చేస్తూ అనేక హామీలను ఇచ్చింది. మేనిఫెస్టో విడుదల చేసింది. సూర్యాపేట సమగ్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని కాంగ్రెస్ పార్టీ తెలియజేసింది. కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా ఆర్యవైశ్య మహిళ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధిని ప్రకటించడం కూడా పార్టీకి కలిసి వచ్చిందని చెప్పవచ్చు. గతంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ గా మీలా సత్యనారాయణ పనిచేసిన సమయంలో అప్పటి మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి మున్సిపాలిటీకి పూర్తి సహకారం అందించి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి చేశారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేటలో ఇందిరమ్మ కాలనీ నిర్మాణం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి పటేల్ రమేష్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య లు ప్రతి వార్డులో కూడా ప్రచారం చేశారు. పేదలకు సన్న బియ్యం పథకం, ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్తు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపుకు సహకారం అందించాయి. వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి ప్రజలకు పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతో పాటు అధికారంలోకి అభివృద్ధి చేస్తామని చెప్పడం కూడా పార్టీకి కలిసి వచ్చిందని చెప్పవచ్చు. మొదటినుంచి కూడా సూర్యాపేట మున్సిపాలిటిని ఎలాగైనా కాంగ్రెస్ గెలవాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముందుగానే ఇక్కడి నాయకులతో మాట్లాడి ఐకమత్యంతో ముందుకు పోవాలని చెప్పడంతో ఇరు వర్గాలు కలిసి పనిచేశాయని చెప్పవచ్చు.






ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రావడం కూడా కాంగ్రెస్ కు కొత్త బలాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో రాం రెడ్డి సర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, సూర్యాపేటకు నిదులిచ్చే బాధ్యతను మంత్రి తీసుకోవాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే మున్సిపాలిటీకి నిధులు వస్తాయనే విషయం పెద్దఎత్తున ప్రచారం చేశారు. మున్సిపల్ ఎన్నికలలో ఘన విజయం పార్టి క్యాడర్ లో నూతన ఉత్సాహం నింపింది. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కూడ కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు పెద్దసంఖ్యలో సర్పంచ్ లుగా గెలుపొందారు. సూర్యాపేట లో ఐదు వార్డుల్లో కాంగ్రెస్ పార్టి టిక్కెట్ రాని అభ్యర్థులు ఇండిపెండెంట్ లుగా విజయం సాధించారు. స్థానిక 46వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గా ప్రకటించిన మొరిశెట్టి నివేదిత లక్ష్మాది విజయం సాధించారు. అలాగే పలువురు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు హ్యాట్రిక్ విజయం సాధించడం విశేషం. కాంగ్రెస్ పార్టీ విజయం పార్టీ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని అందించింది. రాబోయే మూడు సంవత్సరాలు సూర్యాపేటలో గణనీయమైన అభివృద్ధిని చేసి చూపిస్తామని పార్టీ నాయకులు తెలిపారు. ఇచ్చిన హామిలు అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించిన ఓటర్లకు ధన్యవాదములు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సాధించిన విజయంతో రాబోయే కాలంలో సూర్యాపేట శాసనసభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# దేవరకొండ మున్సిపల్ చైర్మన్ గా పున్నా శైలజ వెంకటేశ్వర్లు

- ఎమ్మెల్యే బాలు నాయక్ డిసిసి అధ్యక్షులు ఉన్న కైలాష్ నేత కు కృతజ్ఞతలు
- ప్రజలు అందించిన ఆశీర్వాదాన్ని బాధ్యతగా స్వీకరిస్తా
- దేవరకొండ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీలో ఈనెల 11వ తేదీన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చైర్మన్ అభ్యర్థి 20వ వార్డు పూన్న శైలజ వెంకటేశ్వర్లు ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించినందుకు ఎమ్మెల్యే బాలు నాయక్, జిల్లా డీసీసీ అధ్యక్షులు పున్న కైలాస నేత కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పట్టణాల్లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రజలు అందించిన ఆశీర్వాదాన్ని బాధ్యతగా స్వీకరిస్తూ, దేవరకొండ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ అభివృద్ధి పథంలో దేవరకొండ పట్టణాన్ని ముందుకు తీసుకెళ్తామని ఆమె స్పష్టం చేశారు. అంతేకాకుండా దేవరకొండ పట్టణంలో తనతో పాటు గెలిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.



# దేవరకొండ 4వ వార్డు కౌన్సిలర్ గా మహమ్మద్ రైస్

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ మున్సిపాలిటీలో 4వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మహమ్మద్ రైస్ విజయం సాధించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మహమ్మద్ రైస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వార్డులో రెండవసారి కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రకటించిన ఎమ్మెల్యే బాలు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తనపై నమ్మకంతో మున్సిపాలిటీలోనే 478 ఓట్ల అఖండ మెజారిటీని అందించిన 4వ వార్డ్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వార్డును అన్ని రంగాలలో మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని వార్డు ను దేవరకొండ మున్సిపాలిటీలోనే ఆదర్శవంతమైన వార్డుగా అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు. ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో వార్డులోని మౌలిక సదుపాయాలు ప్రజలకు అవసరమైన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారికి ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని వారు తెలిపారు.

# దేవరకొండ 7వ వార్డు కౌన్సిలర్ గా సాయి చంద్ర గౌడ్

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ మున్సిపాలిటీలో 7వ వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన హనుమంతు సాయి చంద్ర గౌడ్ విజయం సాధించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రకటించిన ఎమ్మెల్యే బాలు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తనపై నమ్మకంతో మున్సిపాలిటీలోనే 631ఓట్ల అఖండ మెజారిటీని అందించిన 7వ వార్డ్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వార్డును అన్ని రంగాలలో మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని వార్డు ను దేవరకొండ మున్సిపాలిటీలోనే ఆదర్శవంతమైన వార్డుగా అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు. ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో వార్డులోని మౌలిక సదుపాయాలు ప్రజలకు అవసరమైన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారికి ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని వారు తెలిపారు.

# దేవరకొండ 6వ వార్డు కౌన్సిలర్ గా ఎండి యూనుస్

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ మున్సిపాలిటీలో ఈనెల 11వ తేదీన జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 6వ వార్డు కౌన్సిలర్ గా ఎండి. యూనుస్ విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీర్వాదంతో 6వ వార్డులో పోటీ చేసే అవకాశం ఇచ్చినందుకు తన గెలుపుకు ప్రధాన పాత్ర పోషించిన ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తనపై నమ్మకంతో ఆరో వార్డు ప్రజలు గెలిపించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఆరవ వార్డు ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో వార్డులోని త్రాగునీరూ సిసి రోడ్లు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను కూడా కేటాయిస్తానని వారు తెలిపారు. వార్డులో అవసరమైన వారికి ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు ఇప్పించేందుకు తనవంతు కృషిగా పని చేస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# దేవరకొండ 10వ వార్డు కౌన్సిలర్ గా గుడ్డేటి మాధవి సత్యం గెలుపు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీలోని 10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గుడ్డేటి మాధవి సత్యం ఈనెల 11వ తేదీన జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా పదవ వార్డ్ సభ్యురాలు గుడ్డేటి మాధవి సత్యం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆళంపల్లి నరసింహ కు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకంతో పదవ వార్డ్ ప్రజలందరికీ ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని మున్సిపాలిటీలోనే పదవ వార్డును ఆదర్శ ప్రాయంగా తీర్చిదిద్దుతానని ఆమె తెలియజేసారు. వార్డులో అర్హులైన వారికి ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# దేవరకొండ 9వ వార్డ్ కౌన్సిలర్ గా ముత్యాల చంద్రకళ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ముత్యాల చంద్రకళ విజయం సాధించారు. ఈ సందర్భంగా ముత్యాల చంద్రకళ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కెసిఆర్ కేటీఆర్ ల ఆశీర్వాదంతో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ 9వ వార్డ్ కౌన్సిలర్ గా విజయం సాధించానని ఆమె తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న సంకల్పంతో వార్డ్ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా నిజాయితీ తో ప్రజాసేవ చేయాలనే ఆశయంతో 9వ వార్డు కౌన్సిలర్ గా మీ ముందుకు వచ్చానని ఆమె తెలిపారు. వార్డు ప్రజలు తనపై నమ్మకంతో మంచి విజయాన్ని అందించారని ఆమె తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కార దిశగా పనిచేస్తానని 9వ వార్డులో మౌలిక వసతుల వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల్లోనా గెలుపుకు కృషి చేసిన నా కుటుంబ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు వార్డు ప్రజలకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.



# సీఎం కప్ చెస్ విభాగంలో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన మునగాల ట్రినిటీ స్కూల్ విద్యార్థిని బంగారపు వేదశ్రీ

- చదరంగంలో రాష్ట్రస్థాయిలో రాణించాలి
-సర్పంచ్ కొలిశెట్టి బుచ్చి పాపయ్య రాంబాయమ్మ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 14**

మునగాల:సీఎం కప్ చెస్ విభాగంలో నియోజకవర్గస్థాయి నుండి జిల్లాస్థాయిపోటీలకు ఎంపికైన మునగాల లోని ట్రినిటీ స్కూలులో ఐదవ తరగతి చదువుతున్న బంగారపు వేదశ్రీ ని తాడువాయి సర్పంచ్ రాంబాయమ్మ శుక్రవారం మండల కేంద్రంలోని ట్రినిటీ స్కూల్ ఆవరణంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో,షీల్డ్ బహుకరించి అభినందించారు, ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో గెలిచి రాష్ట్రస్థాయిలో రాణించాల నిఅన్నారు, రాష్ట్రస్థాయిలో మునగాల మండలం నుంచి ప్రాతినిధ్యం వహించాలనికోరారు, ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య,ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు అప్పారావు, ట్రినిటీస్కూల్ ప్రిన్సిపాల్ జాకబ్ రాజు, కరస్పాండెంట్ వనజ, ఉపాధ్యాయులు బృందం ఆమె ను అభినందించారు.



# కౌన్సిలర్ ను సన్మానం చేసిన మాజీ సర్పంచ్, నేతలు

**తాండూరు, పిబ్రవరి 13 నీలగిరి వార్త :**

నూతనంగా ఎనికైనా బిఆర్ఎస్ కౌన్సిలర్ ఇర్షాద్ ను అంతారం మాజీ సర్పంచ్ రాములు, నేతలు సన్మానం చేశారు. శుక్రవారం ఆయన నివాసంలో శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు బి జే శ్రీనివాస్, నక్కల రాజు, ఆంజనేయులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# పుర పోరులో హ(స్తం)

- సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల కాంగ్రెస్ హస్తగతం కాగా తిరుమలగిరి చైర్మన్ పీఠాన్ని బిఆర్ఎస్ దక్కించుకుంది

- సూర్యాపేటలో ఫలించిన కాంగ్రెస్ నాయకుల ఐక్యత

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 13**

సూర్యాపేట జిల్లాలో జరిగిన మున్సిపల్ పోరులో సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపల్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకోగా తిరుమలగిరి చైర్మన్ పీఠాన్ని బిఆర్ఎస్ పార్టీ దక్కించుకుంది. దీంతో జిల్లాలో హస్తం పార్టీ హవా కొనసాగింది. అధికార పార్టీకే ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో పట్టం కట్టారు.బిజెపి పార్టీ మాత్రం మున్సిపల్ ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపలేదు. అధికార, ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో ఆదరించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. ఆశించిన ఫలితాలు రాకపోవడంతో కారు పార్టీ కార్యకర్తల్లో నైరస్యం నెలకొంది. ఎన్నికల ఫలితాలు ఉదయం 8 గంటలనుండి ప్రారంభమై మధ్యాహ్నం 1 వరకు ఫలితాలు వెలబడ్డాయి. గెలుపొందిన అభ్యర్థులు కార్యకర్తలతో ఆనందోత్సవాలు నిర్వహించగా ఓడిన అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రం నుంచి నిరాశతో వెను తిరగడం కనిపించింది.జిల్లాలోని సూర్యాపేట మున్సిపాలిటీలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యంగా పోరుకు దిగి చైర్మన్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మొత్తం 48 వార్డుల కుగాను కాంగ్రెస్ పార్టీ 31 స్థానాల్లో విజయం సాధించగా బిఆర్ఎస్ 10స్థానాల్లో, బిజెపి 1 స్థానంలో, ఇండిపెండెంట్ అభ్యర్థులు 6 స్థానాల్లో విజయం సాధించారు. అధికార కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మంత్రం జపించగా బిఆర్ఎస్ మాత్రం గత రెండు పర్యాయాలు మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచారు. అనూహ్యంగా సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పీఠం ను కైవసం చేసుకోవడంతో రాజకీయ వర్గాల్లో తీవ్రమైన చర్చ నడుస్తుంది. ఎన్నికల్లో టిఆర్ఎస్ కు ఊహించని పరిణామం ఎదురైంది. తిరుమలగిరి మున్సిపాలిటీలో మొత్తం 15 స్థానాలకుగాను బి ఆర్ఎస్ 10 స్థానాల్లో విజయం సాధించగా కాంగ్రెస్ 5 స్థానాలకే పరిమితమైంది. జిల్లాలో ఎక్కడ లేని విధంగా తిరుమలగిరి మున్సిపాలిటీ బిఆర్ఎస్ కైవసం చేసుకోవడంతో తుంగతుర్తి నియోజకవర్గం లో టిఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. హుజూర్నగర్ మున్సిపాలిటీలో మొత్తం 28 స్థానాలకు గాను కాంగ్రెస్ 19 స్థానాలు గెలుచుకోగా బిఆర్ఎస్ 4 స్థానాల్లో సిపిఎం 1స్థానం సిపిఐ 1 స్థానం ఇండిపెండెంట్ అభ్యర్థులు 3 స్థానాల్లో విజయం సాధించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్నగర్ లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. నేరేడుచర్ల మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులకు గాను కాంగ్రెస్ 9 స్థానాల్లో గెలుపొందగా బీఆర్ఎస్5 జనసేన 1 స్థానంలో విజయం సాధించాయి. నేరేడుచర్ల మున్సిపాలిటీ లో వెలువడిన ఫలితాలతో కాంగ్రెస్లో నూతన ఉత్సాహం నెలకొనగా టిఆర్ఎస్ శ్రేణుల్లో మాత్రం నిరాశ నెలకొంది. కోదాడ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 35 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 27 స్థానాల్లో విజయం సాధించగా బిఆర్ఎస్ పార్టీ కేవలం3 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఇండిపెండెంట్ అభ్యర్థులు 5 స్థానాల్లో విజయం సాధించారు. టిఆర్ఎస్ కంటే ఎక్కువ స్థానాల్లో ఇతరులు విజయం





సాధించారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో హస్తం పార్టీ గెలిచేందుకు తీవ్రంగా కృషి చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తుంది.

**జిల్లాలో ఎన్నికల సిత్రాలు**

.........................................

మున్సిపల్ ఎన్నికల్లో తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ఒకే కుటుంబం నుండి ఇద్దరు అభ్యర్థులు వేరువేరు పార్టీల నుండి పోటీ చేసి గెలుపొందారు. బిఆర్ఎస్ పార్టీ నుండి 4వ వార్డ్ అభ్యర్థిగా పోటీ చేసిన బత్తుల శకుంతల విజయం సాధించగా, ఈమె కుమారుడు బత్తుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 7వ వార్డులో పోటీ చేసి గెలుపొందారు.

ఇండిపెండెంట్ అభ్యర్థుల హవా

.........................................

మున్సిపల్ ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలకు షాకిచ్చేలా ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా విజయం సాధించారు. కొంతమందికి వారి వారి పార్టీల్లో అవకాశం రాకపోవడంతో బరిలోకి దిగగా మరికొంతమంది ఇండిపెండెంట్ అభ్యర్థులుగానే పోటీలో ఉండి విజయం సాధించారు. సూర్యాపేట మున్సిపాలిటీలో ఆరుగురు అభ్యర్థులు ఇండిపెండెంట్గా గెలుపొందగా, హుజూర్నగర్ మున్సిపాలిటీలో ముగ్గురు కోదాడ మున్సిపాలిటీలో ఐదుగురు విజయం సాధించారు.

## వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీ షర్టులు బహుకరణ చేసిన శివాలయకమిటీ చైర్మన్ వాస శ్రీనివాసరావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 13**

మునగాల:మండలకేంద్రంలోని చెరువుగట్టు శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమాలలో భాగంగా వాలంటీర్లుగా పాల్గొనే రుద్ర యూత్ సభ్యులకు, ఎన్ఆర్ఐ వాసా దిలీప్ సహకారంతో వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివాలయ కమిటీ చైర్మన్ వాసా శ్రీనివాసరావు, టీ-షర్టులు బహుకరించారు.రుద్ర యూత్ సభ్యులకు టీ-షర్టులు అందజేసిన వాసా ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాసా దిలీప్ కి, తండ్రి వాసా శ్రీనివాసరావు, కు రుద్ర యూత్ సభ్యులు కృతజ్ఞతలుతెలిపారు.ఈ కార్యక్రమంలో రుద్ర యూత్ అధ్యక్షులు తంగేళ్ల రాము, సభ్యులు తంగేళ్ల నాగరాజు, తంగేళ్ల భరత్ కుమార్,దేవాలయ కమిటీసభ్యులు మరియు రుద్ర యూత్ కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా కల్నల్ సంతోష్ బాబు జయంతి వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

వాసవి క్లబ్ సూర్యాపేట డిస్ట్రిక్ట్ 104ూ ప్రెసిడెంట్ ఓరుగంటి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కల్నల్ సంతోష్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోర్టు చౌరస్తా వద్ద గల కల్నల్ సంతోష్ బాబు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి చల్లా లక్ష్మయ్య మాట్లాడుతూ కల్నల్ సంతోష్ బాబు దేశ రక్షణ లో గాల్వాన్ లోయలో విధులు నిర్వహిస్తున్న సమయంలో చైనా జవాన్లు దొంగచాటుగా దెబ్బ కొట్టి చంపివేశారని అన్నారు. భారత ప్రభుత్వం ఆయనకు మహా వీర చక్ర బిరుదుతో సత్కరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐపిసి లు బిక్కుమళ్ల కృష్ణ, వెంపటి శబరినాథ్, మిట్టపల్లి రమేష్, మంచాల శ్రీనివాస్ గుప్త, తల్లాడ శ్రీనివాస్, ఉప్పల నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ గెలుపు సందర్భంగా నేలకొండపల్లి లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మామిడి వెంకన్న,బోడ్డు బోందయ్య,పసుపులేటి ఉపేందర్,మామిడి వెంకన్న,కుక్కల హన్మంతరావు,రాయపుడి నవిన్,,వాకా శ్రీనాథ్ ,3 వార్డ్ తోట వాసు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరకుల నాగేశ్వరరావు,9 వార్డ్ సామల కోటేశ్వరరావు,12 వార్డ్ రోహిత్,,జెర్రపోతుల సత్యనారాయణ,సత్యం మేస్త్రి,రాజబాబు స్టార్,గుండా బ్రహ్మం,కదిమళ్ళ హరి,వంగవిటి రవి,మైసా శంకర్, కొమ్మూరి నరేష్,మోర మల్లయ్య,చేరకు రంగయ్య,గుడబోయిన వెంకటేశ్వర్లు, మర్రి శివ,సుబాన్,మహేష్,మెకల శ్రీను, దేశబోయన వెంకటేష్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనగలరు.



## గాజర్ల బాలరాజు చైతన్య పెండ్లి రోజు సందర్భంగా అంగన్వాడి సెంటర్ లో అన్నదానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని కోరెం గ్రామంలో ప్రీ స్కూల్ పిల్లల తల్లిద ంద్రుల పెళ్లిరోజు సందర్భంగా అంగన్వాడి సెంటర్ లో నిర్వహించారు గర్భిణీ స్త్రీలకు బాలాంతలకు అన్నదానం చేయడం జరిగింది అని అంగన్వాడి టీచర్ జవ్వాజి రమ తెలిపారు ఇచట మహిళలు పిల్లలు ఆయా తదితరులు పాల్గొన్నారు.









## దేవరకొండ 5వ వార్డ్ కౌన్సిలర్ గా శ్రీ కన్య సేవ్య నేనావత్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ 5వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర్య అభ్యర్థిగా శ్రీ కన్య సేవ్య నేనావత్ విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన 9వ వార్డ్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న సంకల్పంతో వార్డ్ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా నిజాయితీ తో ప్రజాసేవ చేయాలనే ఆశయంతో 5వ వార్డు కౌన్సిలర్ గా మీ ముందుకు వచ్చానని వారు తెలిపారు. వార్డు ప్రజలు తనపై నమ్మకంతో మంచి విజయాన్ని అందించారని వారు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కార దిశగా పనిచేస్తానని 5వ వార్డులో మౌలిక వసతుల వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని వారు పేర్కొన్నారు. ఎన్నికల్లోనా గెలుపుకు కృషి చేసిన నా కుటుంబ సభ్యులకు వార్డు ప్రజలకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.



## అంబీర్ చెరువు అభివృద్ధి కోసం సైబరాబాద్ కమిషనర్‌కు వినతిపత్రం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ప్రగతి నగర్‌లో ఉన్న అంబీర్ చెరువు సమగ్ర అభివృద్ధి కోసం లేక్ వ్యూ కాలనీ, ఆదిత్య నగర్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల నివాసులు కలిసి సైబరాబాద్ కమిషనర్ శ్రీమతి సృజన ఐఏఎస్ కి వినతిపత్రం సమర్పించారు.స్థానికులు వివరించిన సమస్యలను కమిషనర్ శ్రద్ధగా ఆలకించి, అంబీర్ చెరువు అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, చెరువును స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక అంబీర్ లేక్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాంబశివరావు, లేక్ వ్యూ కాలనీ ప్రతినిధులు రామచంద్రరావు, శ్రీమతి ధనలక్ష్మి, గోవిందరాజు, ఆదిత్య నగర్ ప్రతినిధి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## గోదల్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 13 నీలగిరి వార్త**

పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా చాత్రోపాధ్యాయుల ప్రధానోపాధ్యాయులుగా ఎం పూజ కలెక్టర్ గా డీ ప్రణవి జిల్లా విద్యాశాఖ అధికారి గా ఎం యోహన్ మొత్తం 34 మంది విద్యార్థులు చాత్రోపాధ్యాయులు గా వ్యవహరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ సింగ్ మరియు ఉపాధ్యాయులు శేఖర్ తాహెర్ పాషా, రూప్లానాయక్ నారాయణ, వెంకటేష్, బాలు,హరిలాల్ పాల్గొన్నారు



## పాఠశాలల ఆకస్మిక తనిఖీ మండల విద్యాధికారి బషీర్ అహ్మద్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 13 నీలగిరి వార్త**

లింగాల మండల పరిధిలోని యుపిఎస్ అప్పయిపల్లి ,యుపిఎస్ చెన్నంపల్లి, పిఎస్ పద్మా నపల్లి.పాఠశాలలను మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించడం జరిగింది. ఎఫ్ ఎల్ ఎస్ బోధనపై మూడవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని సూచించడం జరిగిందిప్రతి ఒక్క ఉపాధ్యాయుడు టీచింగ్ డైరీ ప్రకారం విద్యా బోధన చేయాలని సూచించడం జరిగింది. ఎఫ్ ఆర్ ఎస్ హాజర్ పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించడం జరిగింది. మధ్యాహ్నం భోజనం క్రమం తప్పకుండా మెనూ ప్రకారం అందించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారత తొలి మహిళా గవర్నర్ కు ఘన నివాళ్లు

**దండేపల్లి పిబ్రవరి-13 నీలగిరి వార్త**

దండేపల్లి మండలం ప్రాథమిక పాఠశాల గుడి రేవు గ్రామం లో సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని ఆంగ్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా స్వాతంత్ర సమరయోధురాలు, భారతదేశ తొలి మహిళ గవర్నర్,భారత కోకిల బీరుదాంకితురాలైన సరోజిని నాయుడు చిత్రపటంకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బుచ్చన్న మాట్లాడుతూ ఆమె సాహిత్యం, మహిళా సాధికారతకు చేసిన కృషిని ఆదర్శంగా తీసుకోని విద్యార్థులు తమ మాతృభాషతో పాటు అంతర్జాతీయ భాషైన ఆంగ్ల భాషను నేర్చుకోవాలని. ఇది జాతీయ సమైక్యతను, బహుభాషా పరిజ్ఞానాన్ని పెంపొందిస్తుందనితెలియజేశారు.విద్యార్థులకు ఆంగ్లంపై పట్టు సాధించడం కొరకు ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్యామల, అంగన్వాడి టీచర్ లక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ధనలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప, విద్యార్థులు పాల్గొన్నారు.



# ముందే చెప్పాం.. సాధించి చూపించాం - ఎమ్మెల్యే జిఎంఆర్

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఇది మా కానుక

పన్నెండేళ్ల అభివృద్ధిని ప్రజలు స్వాగతించారు..

ప్రజల అభిమానానికి ఋణపడి ఉంటా..

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు.. వారికి నా పాదాభివందనం..

బీఆర్ఎస్ కు ఓటేసిన ప్రజలకే ఈ విజయం అంకితం..

ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతాం..

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు / నీలగిరి వార్త**

గత 12 సంవత్సరాలుగా పటాన్చెరు నియోజకవర్గంలో పరిధిలోని ప్రతి గ్రామం వార్డు డివిజన్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లామని.. ఇందుకు అనుగుణంగానే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలైన గడ్డపోతారం గుమ్మడిదల జిన్నారం ఇంద్రేశం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అమూల్యమైన ఓటేసి గెలిపించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పటాన్ చెరు నియోజకవర్గం ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో తమ తీర్పు తో గట్టి గుణపాఠం చెప్పారని తెలిపారు.గత పదేండ్లలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మార్గదర్శకత్వంలో..మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని, నేటి ఫలితాలతో ప్రజలు బీఆర్ఎస్ అభివృద్ధి కార్యక్రమాలను స్వాగతించారని రుజువైందన్నారు. పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు.గత రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గానికి ఒరిగిందేమీ లేదని, తాను స్వకష్టంతో సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వివరించారు. తమను నమ్మి ఓటేసి ఘనవిజయాన్ని కట్టబెట్టిన ఐదు మున్సిపాలిటీల ప్రజానీకానికి.. కృషి చేసిన కార్యకర్తలకు ఋణపడి ఉంటామని అన్నారు.ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము



చేయకుండా ఐదు మున్సిపాలిటీల పరిధిలో ప్రజలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.

# వెలగనూరులో ఘనంగా ఆంగ్లభాషా దినోత్సవం

**దండేపల్లి పిబ్రవరి-13 నీలగిరి వార్త**

దండేపల్లి మండలం వెలగనూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆంగ్లభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.... విద్యార్థులకు ఆంగ్ల భాష నైపుణ్యంలో వ్యాసరచన పోటీలు , ఉపన్యాస, స్టోరీ టెల్లింగ్, స్పెల్లింగ్ బి, ఒలంపియాడ్ తదితర.. పోటీ నిర్వహించారు. ఆంగ్ల భాషా ప్రావీణ్యాన్ని చాటే విధంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ఆకట్టుకుంది.. అనంతరం ఆంగ్ల ఉపాధ్యాయులు వెంకటమల్లు, వీణ లను సన్మానించారు.. ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



# మృతురాలి కుటుంబనికి ఆర్థిక సహాయం ,బియ్యం అందించిన

కాంగ్రెస్ పార్టీ నాయకులు తలసాని వెంకట చల్మా రెడ్డి

**కల్వకుర్తి ఫిబ్రవరి 13 నీలగిరి వార్త**

మార్చాల గ్రామంలో గుడ్డటి బాలస్వామి తల్లి గుడ్డటి బాలమ్మ మరణించడం జరిగింది ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న తలసాని వెంకట చల్మా రెడ్డి వెంటనే మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 5,000/వేల రూపాయల నగదు సహాయం మరియు 25 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సందడి పర్వత్ రెడ్డి సికిందర్, మాజీ ఎంపిటిసి జలాల్, మాజీ వార్డు సభ్యులు అదిరాల వెంకటయ్య, బాలకృష్ణ గౌడ్, డీలర్ రవి, పల్స రామచంద్రయ్య గౌడ్, ఖలీల్, వజ్ర లింగం, మేకల పాండు, శ్రీకాంత్ రెడ్డి, పోలే రవి, రత్నం, శ్రీశైలం, శివ తదితరులు పాల్గొన్నారు.



# బెల్ట్ షాపులకు వైన్ షాపులకు తేడా లేకుండా ఇష్ట రీతిగా లిక్కర్ దందా

**నెక్కొండ 13 ఫిబ్రవరి నీలగిరి వార్త**

ప్రజా పాలన ప్రభుత్వంలో ఓ వైపు మహిళకు కోటీశ్వరులను చేయాలని ఆలోచనతో ప్రభుత్వము ముందుకు వెళ్తుంటే రోజంతా కష్టపడి పని చేసి సాయంత్రం ఓ పెగ్గు వేసుకుని హాయిగా నిద్ర పోవలసిన మద్యం ప్రియుల కుటుంబాలు కుటుంబాన్ని కాపాడలేక జేబులకు చిల్లులు పడి కుటుంబాలు వీధుల పాలవుతున్నాయి. మహిళలకు కోటీశ్వరులు చేయాలని చెప్పి మద్యం బాబుల జేబులు ఖాళీ చేయడంతో మహిళలలే కుటుంబాన్ని పోషిస్తూ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇక విషయంలోకి వెళ్తే నెక్కొండ మండల కేంద్రంలోని నాలుగు వైన్ షాపులు ఎక్కడలేని అధిక ధరలకు లిక్కర్ దందాను నిర్వహిస్తున్నారు. పల్లెల్లో చెప్పనక్కర్లేదు ఏరులై పారుతుంది. ఈ షాపు యజమానులు సిండికేటుకగా మారి వైన్ షాపులకు బెల్ట్ షాపులకు తేడా లేకుండా ఎంఆర్పి ధర కంటే అధికంగా రేట్లు పెంచి ఇష్టం వచ్చినట్లు అమ్ముతున్నారు. బాటిల్ క్వాటర్ పై 10, ఆఫ్ బాటిల్ పై 20, ఫుల్ బాటిల్ 80, బీరు బాటిల్ పై 20 రూపాయల చొప్పున అమ్ముతున్నారు. అడిగిన వారిపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు తూతూ మంత్రంగా పర్యవేక్షించి వదిలేయడం వలన తమ జేబులు ఖాళీ అవుతున్నాయని మద్యం బాబులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి హద్దు దాటిన వీరి ఆగడాలపై చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.



# బాడీ బిల్డింగ్ పోటీలు ఛాంపియన్ గా లక్ష్మణ్

**దండేపల్లి ఫిబ్రవరి 13 నీలగిరి వార్త**

స్కాయ్ జిమ్ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలోని సింగరేణి కళావేదికలో గురువారం రాత్రి సింగరేణి క్లాసిక్ బాడీ బిల్డింగ్ పోటీలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఖమ్మం,ఉమ్మడి వరంగల్ స్థాయిలో నిర్వహించిన ఈ బాడీ బిల్డింగ్ పోటీల్లో ఛాంపియన్ గా గుండం లక్ష్మణ్ ( స్కై జిమ్ బె ల్లంపల్లి) టైటిల్ సాధించారు. జూనియర్ ఛాంపియన్ గా కొలిపాక నితీష్ (సి సి సి ), బెల్లంపల్లి ఛాంపియన్ గా లక్ష్మణ్ టైటిల్ సాధించారు. 50 కిలోల విభాగంలో మునీష్,55 కిలోల విభాగంలో అనిల్,60 కిలోల విభాగంలో ఎం వెంకటేష్, 65 కిలోల విభాగంలో జి లక్ష్మణ్, 70 కిలోల విభాగంలో శిశిరుత్, 75 కిలోల విభాగంలో ముజామ్మి ఖాన్ 80 కిలోల విభాగంలో ఎన్ వెంకటేష్, 85 ప్లస్ విభాగంలో ఎండి సోయబ్ గెలుపొందారు. దాదాపు 100 మంది బాడీ బిల్డర్లు ఈ పోటీలో పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా మిస్టర్ ఇండియా రాజు, ఓరం సురేష్, నాగమల్లేశ్వరరావు, ఇంతియాజ్, శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అడిషనల్ ఎస్పీ రవికుమార్ జిమ్ నిర్వాహకులు పి.సదానందం,జె. చంద్రశేఖర్ జె. మురహరి రావు వెంకటేశ్వర్లు, గిరి ప్రసాద్, కుప్పిరాల విజయ్, మోబిన్ ఖాన్, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వ్యాఖ్యత్తగా కె. నగేష్ వ్యవహరించారు.





# ఇస్నాపుర్ మున్సిపాలిటీ 26వ వార్డుల ఎన్నికలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ఘట్టం

ఒక్క ఓటుతో ఘనవిజయం సాధించిన కంజర్ల శ్రీవాణి!

కాంగ్రెస్ 10, బీఆర్ఎస్ 12, ఇండిపెండెంట్ లు 4

**పటాన్చెరు / నీలగిరి వార్త**

ఇస్నాపుర్, ఫిబ్రవరి 13: సంగారెడ్డి జిల్లా ఇస్నాపుర్ మున్సిపాలిటీలో జరిగిన వార్డు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 10 వార్డుల్లో, బి ఆర్ ఎస్ 12 వార్డుల్లో, స్వతంత్రులు 4 వార్డుల్లో విజయం సాధించారు. మొత్తం 26 వార్డుల్లో ఘనంగా పోటీపడిన అభ్యర్థుల్లో కొందరు భారీ మెజారిటీతో, మరికొందరు కనీస మెజారిటీతో గెలిచారు.

**విజేతల వివరాలు**

1వ వార్డు: బిఆర్ఎస్ మమత – ఘనవిజయం.2వ వార్డు: స్వతంత్ర అభ్యర్థి నర్మద గోపాల్ – పోటీదారులను ఓడించారు.3వ వార్డు: కాంగ్రెస్ కంజర్ల శ్రీవాణి – ఒక్క ఓటుతో ఉత్కంఠభరిత విజయం! ఈ వార్డులో టెన్షన్ సొస్తు గెలిచిన శ్రీవాణి స్థానికుల సమర్థనతో ముందుండటం విశేషం.4వ వార్డు: కాంగ్రెస్ నీలం కవిత – 988 ఓటుల మెజారిటీతో డామినేషన్.5వ వార్డు: కాంగ్రెస్ జ్యోతి – 483 ఓటులతో స్థిరమైన విజయం.7వ వార్డు: బిఆర్ఎస్ తల్లారి ఆంజనేయులు – 571 ఓటుల మెజారిటీ.8వ వార్డు: కాంగ్రెస్ మాధవి – బలమైన స్థానిక మద్దతుతో గెలుపు.9వ వార్డు: స్వతంత్ర అభ్యర్థి దస్తగిరి – పార్టీలను షాక్ ఇచ్చే విజయం.10వ వార్డు: ఇండిపెండెంట్ రాహుల్ రెడ్డి – 388 ఓటులతో గెలిచారు.11వ వార్డు: బిఆర్ఎస్ ఈశ్వరమ్మ – 419 ఓటుల మెజారిటీ.12వ వార్డు: బిఆర్ఎస్ కిషోర్ రెడ్డి – 379 ఓటులతో విజయం.13వ వార్డు: ఇండిపెండెంట్ లక్ష్మి నరసింహ – 427 ఓటుల ఘనవిజయం.14వ వార్డు: టిఆర్ఎస్ మంజుల – 484 ఓటుల మెజారిటీ.15వ వార్డు: కాంగ్రెస్ నారాయణ దాస్ – స్థానికుల ఆదరంతో గెలుపు.16వ వార్డు: కాంగ్రెస్ సంపత్ – 538 ఓటులతో బలమైన ప్రదర్శన.17వ వార్డు: కాంగ్రెస్ వెంకటేష్ – 729 ఓటుల మెజారిటీ.18వ వార్డు: కాంగ్రెస్ రాఘవ – 843 ఓటులతో రికార్డు విజయం.19వ వార్డు: టిఆర్ఎస్ సంధ్య నవీన్ రెడ్డి – 737 ఓటుల ఘనవిజయం.20వ వార్డు: టిఆర్ఎస్ వసంత – 714 ఓటుల మెజారిటీ.21వ వార్డు: దీ=హా నరేందర్ రెడ్డి – పోటీదారులను ఓడించారు.22వ వార్డు: కాంగ్రెస్ మల్లీశ్వరి – 1101 ఓటులతో అద్భుత విజయం!23వ వార్డు: తెరాస పాండు గాయత్రి – 846 ఓటుల మెజారిటీ. 24వ వార్డు: టిఆర్ఎస్ లత వెంకటేష్ – 743 ఓటులతో గెలుపు.25వ వార్డు: కాంగ్రెస్ సందీప్ గౌడ్ – బలమైన మద్దతు.26వ వార్డు: టిఆర్ఎస్ వడ్డే రాజు – చివరి వార్డులో ఘనవిజయం.(6వ వార్డు బిఆర్ఎస్ బ్యాగరి వెంకటేష్ గెలుపొందారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్,10. బి ఆర్ ఎస్ 12. ఇండిపెండెంట్ లు 4. గెలుపొందారు.పార్టీలు పోటీ పడి, స్వతంత్రులు కీలక పాత్ర పోషించారు.



# 13వ వార్డు అభ్యర్థి కొత్త గంగాధర్ బి ఆర్ఎస్ అభ్యర్థి విజయం

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 13 నీలగిరి వార్త**

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డు అభ్యర్థి కొత్త గంగాధర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం బిఆర్ఎస్ పార్టీ నుంచి విజయం సాధించారు. వారు 13వ వార్డు కౌన్సిలర్గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పత్రం అందజేశారు. వారు గెలుపులో పట్ల టిఆర్ఎస్ నాయకులు టపాకాయలు కాలుస్తూ అభ్యర్థి కొత్త గంగాధర్ ను ర్యాలీగా టిఆర్ఎస్ నినాదాలు చేస్తూ టిఆర్ఎస్ విజయం అటు ర్యాలీ నిర్వహించారు.



# సైబర్ మోసగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మొదటి సారి గ్రామానికి విచ్చేసిన ఎస్బిఐ లింగాల బ్యాంకు మేనేజర్ మృదుల్ మోహన్ కి ఘనంగా సన్మానం

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 13 నీలగిరి వార్త**

లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో లింగాల ఎస్బిఐ ఆధ్వర్యంలో సైబర్ మోసగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాక్ మేనేజర్ మృదుల్ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని అవగాహన కల్పించడం జరిగింది. గ్రామ సర్పంచ్ విజయకృష్ణ ఉపసర్పంచ్ వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నిరంజన్ వార్డ్ మెంబెర్స్ కృష్ణ నరేష్ సలేశ్వరం మరియు శ్రీకాంత్ తిరుపతయ్య గ్రామస్తులు ఘనంగా మొదటి సారి గ్రామానికి విచ్చేసినబ్యాంకు మేనేజర్ ఎస్బిఐ లింగాల కి ఈ సందర్బంగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది .



# డివిజన్ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- చెత్తను ఆటోలోనే పోయాలి.
- 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

డివిజన్లోని ప్రజలు తమ ఇంటిలోని వ్యర్థ పదార్థాలు చెత్తాచెదారాన్ని మహానగర పాలక సంస్థ స్వచ్ఛ ఆటో సిబ్బందికి అందించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లరవి కోరారు. నానామియా తోట ఆంజనేయస్వామి దేవాలయం వద్ద గల డంపర్ బీన్ వద్ద ప్రజలు విచ్చల విడిగామూటలు మూటలుగా వ్యర్థ పదార్థములను ఇంటిలోని అక్కరకు రాని వస్తువులను డంపర్ బీన్ లో కాకుండా బయట వేయడం వలన ఈ ప్రాంతమంతయు దుర్వాసనతో నిండి ఉంటుందని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గమనించి డంపర్ బిన్ ప్రక్కన స్థలలో ఉన్న వ్యర్థపదార్థాలను పా రిశుద్ధ కార్మికులచే కార్పొరేటర్ మరుపల్ల రవి తొలగింప చేసినారు మిషన్ భగీరథ పథకం కింద మంచినీటి కోసం తీసుకున్న కొన్ని నల్ల కనెక్షన్లు ఇంటి యజమానులు వాడుకోకపోవడం వలన నీరు వృధాఅయ్యి కాలువ ద్వారా వెళు తుందని దీనివలన ఎగుడుఉన్న ప్రాంతాలలో సరిగా నీరు రావడంలేదని అలాగే కాలువలో నీరు పేరుకుపోవడం వలన దోమలు పుట్టుకొచ్చి ప్రజలకు హాని చేకూరుతుందన్నారు ఇప్పటికైనా నీరు వాడుకొన ని ఇంటి యజమానులు వెంటనే పైపులకు ఆన్ ఆఫ్ ఏర్పాటు చేసుకోవాలని చెత్తాచెదారాన్ని స్వచ్ఛ ఆటో సిబ్బందికి అందించాలని ప్రజలను కార్పొరేటర్ మరుపల్ల రవి కోరినారు ఇట్టి కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మధుమోహన్ రెడ్డి జవాన్లు కృష్ణ రమేష్ ఆదాం లు ఉన్నారు.



# చాణిక్య సర్వేనే నిజమైంది

- 95శాతం సక్సెస్ రేట్ తో చాణిక్య సర్వే ఫలితాలు
- విలేకరుల సమావేశంలో సర్వే ఏజెన్సీ ఎండి ముఖేష్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి13:**

రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీల గెలుపు, ఓటములపై తాము చేపట్టిన క్షేత్రస్థాయి సర్వేలో 95శాతం వాస్తవాలు వెల్లడి అయ్యాయని, చాణిక్య సర్వే చెప్పిందే నిజమైందని చాణిక్య స్టాటజీస్ పొలిటికల్ సర్వే ఏజెన్సీ ఎండి చాణిక్య ముఖేష్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలే కరుల సమావేశంలో చాణిక్య ముఖేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో 121 మున్సి పాలిటీ ఎన్నికలలో, 40 మున్సిపాలిటీలకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటుచేసి సర్వే అండ్ స్టాటజీస్ తో అక్కడి అభ్యర్థుల గెలుపుకు అవసరమైన అన్ని వ్యూహాలు రచించడంలో తమ సంస్థ విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో తాము చేపట్టిన సమగ్ర సర్వేలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ట్రేడ్ మార్క్ స్పష్టంగా కనిపిస్తుందని, ఏదులాపురం, కల్లూరు మున్సిపాలిటీలలో పొంగులేటి సోదరుల విస్తృత ప్రచారం ప్రజల్లో ప్రభావితం చేసిందని, ఓటు బ్యాంకు కాంగ్రెస్ కు అనుకూలంగా మారబోతుందని తాము వెల్లడించిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. చైర్మన్ ల పదవులు కాంగ్రెస్ కైవసం చేసు కుంటుందని, కొన్ని వార్డులలో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల ఓటు బ్యాంకు గణనీ యంగా పెరుగుతుందని, తాము చెప్పిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. ఏదులాపురం, వైరా, కల్లూరు, సత్తుపల్లి, మధిర, ఇల్లందు, కొత్తగూడెం ప్రాంతాలలో తమ ప్రతినిధులు క్షుణ్ణంగా, అన్ని అం




శాలను క్రోడీకరించి క్షేత్రస్థాయిలో ఎవరు గెలుస్తున్నారు, వారికి ఉన్న విజ యావకాశాలు ఏ మేరకు ఫలిస్తాయో, అన్ని అంశాలపై ముందుగానే తమ సంస్థ పసిగట్టి వాస్తవ రిపోర్టును ముందుగానే తెలియజేయడం జరిగిందని వెల్లడించారు. తాను ఈ జిల్లాకు చెందిన వానిగా సుపరిచితమేనని, గత 12 సంవత్స రాలుగా దేశవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తూ, ప్రముఖమైన సర్వే సంస్థలలో ఐదో స్థానంతో మంచి గుర్తింపు సాధించా మన్నారు. అదే చాణిక్య సర్వే రిపోర్ట్ మరోసారి తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో వెల్లడైందని హర్షం వ్యక్తం చేశారు. తమ చాణిక్య సర్వే ఏజెన్సీ కి సహాకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంస్థ ప్రతినిధి ఉమా శంకర్ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి -13:**

జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కాశివిశ్వేశ్వర స్వామి దేవాలయము కాశిబుగ్గ లో

- మహాశివరాత్రి మహోత్సవముల సందర్భంగా మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని.
- గణపతి సహిత రుద్ర చండీ హవనం పూర్ణాహుతి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని గణపతి సహిత రుద్ర చండి హవనం పూర్ణ ఆహుతి ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ వేదపండితుల వేద ఘోషలో అద్భుతంగా జరిగింది. ఇందులో పూజలో,ఆడెపు మల్లికార్జున్, బయ్యస్వామి మాజీ కార్పొరేటర్ ఓరుగంటి కొమురయ్య,బండారి భాస్కర్ బొమ్మగాని క్రిష్ణమూర్తి రవికుమార్,కూరపాటి రోజ,మంచాల సృజన,సుల్తాన్ సమ్మక్క , మాధవి, శ్రీ రాముల పెద్దన్న దంపతులు పాల్గొన్నారు. గుండేటి నరేంద్ర కుమార్ 20 వ డివిజన్ కార్పొరేటర్, మాజీ కౌన్సిలర్ దూపం సంపత్,దావగోనె జగదీశ్వర్, సముద్రాల పరమేశ్వర్,తోట బాలరాజు పర్యవేక్షణలో జరుప బడినది.



# మహాత్మా బసవేశ్వరుని మార్గదర్శనంలో

- వీరశైవ లింగాయతులు ధర్మాచరణ కలిగి ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉండాలని.
- దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సునీత.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం ఉదయం చారిత్రాత్మక వేయి స్తంభాల దేవాలయం ప్రాంగణంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్/ లింగ బలిజ సంఘం రూపొందించిన 2026 సంవ త్సరం డైరీ ని డిప్యూటీ కమిషనర్ –ఆలయ ప్రధాన అర్చకులు– రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షులు– గంగు ఉపేంద్ర శర్మ తో కలిసి ఆవిష్కరించారు. లింగాయత్ సమాజం యొక్క పూర్తి సమాచారంతో ప్రత్యేక ఆకర్షణతో డైరీని రూపకల్పన చేయడం పట్ల డిప్యూటీ కమిషనర్ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు.ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ వీరశైవులు సహజం గా శివుడిని ఆరాధిస్తూ బసవేశ్వరుడి ప్రేరణతో భక్తి భావంతో వ్యవహరిస్తూ తమదైన శైలిలో సమాజ హితం కోసం సమ భావన దృష్టితో జీవనం గడపడాని కి ప్రాధాన్యత ఇస్తారని పేర్కొంటూ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగస్వా మ్యం చేయడం పట్ల హర్షాన్ని ప్రకటించా రు.ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సంక్షేమ సంఘం– హనుమకొండ జిల్లా ప్రతినిధులు– పట్నం శెట్టి వీర సోమయ్య, నానం రాజయ్య, గుండవరం విధుమౌళి, పట్నం శెట్టి శైలేష్ ప్రసాద్, దుర్గమ్మ సమ్మయ్య,పెనాల సమ్మయ్య, వెన్న కోటేశ్వరరావు, సాయం సాంబయ్య, దుర్గం మల్లికార్జున్– యువజన కమిటీ అధ్యక్షులు – వుప్పు శివకుమార్ ( సునీల్) రాచర్ల సాయి, వుప్పు సతీష్ పాల్గొన్నారు.



# వరంగల్ నగరంలో నకిలీ కేటుగాడు

- సుమారు 3 లక్షల 59 వేల విలువ గల నకిలీ ఎలక్ట్రికల్ వైర్సు పట్టివేత.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ మహానగరంలో మాయగాళ్లు అడ్డదారిలో ఎక్కువగా డబ్బులు దండుకునేందుకు ఏకంగా భవన నిర్మాణ రంగం లో వాడే ఎలక్ట్రికల్ వైర్స్ బ్రాండెడ్ కంపెనీ అయినటువంటి గోల్డ్ మెడల్ కంపెనీ ముసుగులో నకిలివి అమ్ముతున్నారనే పక్క సమాచారం తో టాస్క్ ఫోర్స్ పోలీసులు హన్మకొండ పోలీసులు ఆకస్మిక తనిఖీ లు చేపట్టగా ఈ నకిలీ వ్యాపారం బయటపడింది. గోల్డ్ మెడల్ కంపెనీకు చెందిన ఎలక్ట్రికల్ వైర్స్ లాంటి నకిలీలను అసలు వాటిగా నమ్మిస్తు, అర్బుధ ఎలక్ట్రికల్స్ సానిటరీ యజమాని అయిన కంతి లాల్ తండ్రి బైరా రామ్, వయస్సు: 33సం॥, పెగడపల్లిడబ్బాలు సమీపంలో గల తన షాప్ లో విక్రయిస్తున్నారనే సమాచారంతో ఈ రోజు టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు హన్మకొండ పోలీసులు సంయుక్తంగా చేసిన ఆపరేషన్ లో 3 లక్షల 59 వేల విలువ గల వైర్స్ గుర్తించి సీజ్ చేశారు. దర్యాప్తు లో భాగంగా ఎలక్ట్రికల్స్ యజమాని కంతి లాల్ విచారించగా గోల్డ్ మెడల్ కంపెనీకి చెందిన వస్తువులకు మార్కెట్లో చాలా డిమాండ్ ఉన్నందున ఎక్కువగా డబ్బులు సంపాధించాలనే దురాశ తో విక్రయిస్తున్నానని తెలిపినాడు. తదుపరి విచారణ నిమిత్తం నిందితున్ని స్వాధీన పరుచుకున్న సామగ్రిని హన్మకొండ పోలీసులకు అప్పగించడమైనది. ప్రతిభ కనబరిచిన టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్. రాజు, ఎస్.ఐ భాను ప్రకాశ్ సిబ్బందిని టాస్క్ ఫోర్స్, ఏసీపీ మధుసూదన్ అభినందించారు.



# శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శివ పంచాయతన క్షేత్రం (కుంటి భద్రయ్య గుడి) లో. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా

- శుక్రవారం శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

29వ డివిజన్లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శివ పంచాయతన క్షేత్రం( కుంటి భద్రయ్య గుడి) లో శ్రీ మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా ఆలయ పూజారి కక్కిరేణి కృష్ణమూర్తి చేతుల మీదుగా జరిపించడం జరిగిందిని. కళ్యాణ కార్యక్రమము అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులు శ్రీరాముల సురేష్, రాముల బుచ్చిరాజు, యంజాల రమేష్, ఐలయ్య, కిరణ్, సారయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొని కళ్యాణ కార్యక్రమాన్ని విజయవంతం నిర్వహించారు. ఆలయ పూజారి కృష్ణమూర్తి మాట్లాడుతూ 14వ తారీకు శ్రీ ఆంజనేయ స్వామి అభిషేకాలు,15వ తారీకు ఉదయం నాలుగు గంటల నుండి అభిషేకాలు మధ్యాహ్నం నాలుగు గంటల వరకు ఉంటాయని అనంతరం స్వామి వారిని ఫల, పుష్పాలతో అలంకరించి రాత్రి 11:30 గంటల వరకు అర్చన కార్యక్రమలు ఉంటాయని, అనంతరం రాత్రి 12 గంటల ఒక నిమిషములకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహిస్తామని, 16వ తారీకు రోజున శ్రీ స్వామివారికి అన్న పూజా కార్యక్రమం నిర్వహించి ప్రసాద వితరణ చేస్తామని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నవీన్, ప్రశాంత్ పాల్గొనడం జరిగిందని తెలియజేశారు.



# మున్సిపల్ పోరులో కాంగ్రెస్ జైత్రయాత్ర

- అభివృద్ధికి పట్టం.. కుయుక్తులకు చరమగీతం
- ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభంజనం
- పీసీసీ సభ్యుడు జావేద్ స్పందన

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 13:**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయకేతనం ఎగురవేయడంపై పీసీసీ సభ్యుడు మహ్మద్ జావేద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇచ్చిన తిరుగులేని తీర్పు అని ఆయన అభివర్ణించారు. శుక్రవారం స్థానిక మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, ఎన్నికల ఫలితాలపై తన విశ్లేషణను పంచుకున్నారు. సంక్షేమ పథకాలకే ఓటరు పట్టం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరువయ్యాయని జావేద్ పేర్కొన్నారు. "ప్రజా ప్రభుత్వ విధానాలను ప్రజలు మనస్ఫూర్తిగా ఆదరించారు. అందుకే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు బ్రహ్మరథం పట్టారు," అని ఆయన అన్నారు. గెలుపొందిన వార్డు సభ్యులకు అభినందనలు తెలుపుతూ, ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. విపక్షాల కుట్రలు సాగవు ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు పన్నినా, ప్రజలు మాత్రం అభివృద్ధి మరియు వాస్తవాల వైపే నిలిచారని జావేద్ స్పష్టం చేశారు. అనవసర ఆరోపణలు, విమర్శలు పక్కన పెట్టి, ఇప్పటికైనా ప్రతిపక్ష నేతలు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఇదే జోరు వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గాలి రాష్ట్రవ్యాప్తంగా వీస్తోందని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# బాన్సువాడ మున్సిపాలిటీ లోని 19 వార్డుల విజేతల జాబితా

**1 వార్డు (UR'W)**

విజేత: నస్రీన్ బేగం (దీ=ా) 383 ఓట్లు
రన్నర్-అప్: లావణ్య కసోజి (INC) 304 ఓట్లు
గెలుపు మెజారిటీ: 79 ఓట్లు

**వార్డు 2 (BC'G)**

విజేత: జంగం రాజశేఖర్ (INC) 459 ఓట్లు
రన్నర్-అప్: పద్మ నరేష్ పద్మశాలి (దీజ్రీ) 219 ఓట్లు
మెజారిటీ: 240 ఓట్లు

**వార్డు 3 (UR'G)**

విజేత: హకీం అబ్దుల్ (INC) 279 ఓట్లు
రన్నర్-అప్: ఫరాతుల్లా (స్వతంత్ర) 220 ఓట్లు
మెజారిటీ: 59 ఓట్లు

**వార్డు 4 (SC'G)**

విజేత: గైక్వాడ్ రుక్మిణి (INC) 439 ఓట్లు
రన్నర్-అప్: గంగారం (BRS) 369 ఓట్లు
మెజారిటీ: 70 ఓట్లు

**వార్డు 5 (UR'W)**

విజేత: విజయ కసులవార్ (INC) 567 ఓట్లు
రన్నర్-అప్: సుప్రియా అంధే (BRS) 219 ఓట్లు
మెజారిటీ: 348 ఓట్లు

**వార్డు 6 (UR'W)**

విజేత: అంజుమ్ బేగం (BRS) 604 ఓట్లు
రన్నర్-అప్: హినా ఫాతిమా (INC) 383 ఓట్లు
మెజారిటీ: 221 ఓట్లు

**వార్డు 7 (BC'W)**

విజేత: శ్యామల మనస (BJP) 386 ఓట్లు
రన్నర్-అప్: సరిత జి (INC) 282 ఓట్లు
మెజారిటీ: 104 ఓట్లు

**వార్డు 8 (SC'W)**

విజేత: శ్యామల దోనకంటి (INC) 476 ఓట్లు
రన్నర్-అప్: కాంతి మమత (స్వతంత్ర) 263 ఓట్లు
మెజారిటీ: 213 ఓట్లు

**వార్డు 9 (UR'W)**

విజేత: అమాని పాషం (దీజ్రీ) 489 ఓట్లు
రన్నర్-అప్: తెలి లక్ష్మి స్వరూప (BRS) 280 ఓట్లు
మెజారిటీ: 209 ఓట్లు

**వార్డు 10 (ST'G)**

విజేత: జంగన్నాథం నాగేష్ (INC) 439 ఓట్లు
రన్నర్-అప్: కే రూప్ సింగ్ (BJP) 426 ఓట్లు
మెజారిటీ: 13 ఓట్లు (చాలా సన్నిహిత పోటీ)

**వార్డు 11 (UR'G)**

విజేత: గడుమాల లింగమేశ్వర్ (INC) 368 ఓట్లు
రన్నర్-అప్: సైలు చికట్ల (BJP) 349 ఓట్లు
మెజారిటీ: 19 ఓట్లు (సన్నిహితం)

**వార్డు 12 (UR'G)**

విజేత: గడ్డమీది అంజ గౌడ్ (స్వతంత్ర) 376 ఓట్లు
రన్నర్-అప్: గణేష్ మోచి (BRS) 171 ఓట్లు
మెజారిటీ: 205 ఓట్లు

**వార్డు 13 (UR'G)**

విజేత: మహమ్మద్ అబ్దుల్ ఖలీఖ్ (INC) 450 ఓట్లు
రన్నర్-అప్: మోతిక శ్రీనివాస్ (BRS) 368 ఓట్లు
మెజారిటీ: 82 ఓట్లు

**వార్డు 14 (UR'W)**

విజేత: నార్ల వసంత (INC) 424 ఓట్లు
రన్నర్-అప్: రుద్రంగి రమ్య (స్వతంత్ర) 229 ఓట్లు
మెజారిటీ: 195 ఓట్లు

**వార్డు 15 (BC'G)**

విజేత: వంకర్ రమేష్ (INC) 410 ఓట్లు
రన్నర్-అప్: షేక్ అక్బర్ (BRS) 389 ఓట్లు
మెజారిటీ: 21 ఓట్లు (సన్నిహితం)

**వార్డు 16 (UR'G)**

విజేత: మహేష్ గజ్జల (BJP) 253 ఓట్లు
రన్నర్-అప్: సురేందర్ బిట్ల (INC) 240 ఓట్లు
మెజారిటీ: 13 ఓట్లు (చాలా సన్నిహితం)

**వార్డు 17 (BC'W)**

విజేత: మహమ్మద్ ఫర్హానాజ్ (AIMIM) 255 ఓట్లు
రన్నర్-అప్: షబానా పర్వీన్ (INC) 232 ఓట్లు
మెజారిటీ: 23 ఓట్లు (సన్నిహితం)

**వార్డు 18 (BC'W)**

విజేత: రేషమా బేగం షేక్ (INC) 480 ఓట్లు
రన్నర్-అప్: ఫాతిమా జబీన్ (BRS) 149 ఓట్లు
మెజారిటీ: 331 ఓట్లు

**వార్డు 19 (BC'G)**

విజేత: ఎం.డి. మక్బూల్ (BRS) 372 ఓట్లు
రన్నర్-అప్: షేక్ అజీం (INC) 315 ఓట్లు
మెజారిటీ: 57 ఓట్లు

మొత్తం 19 వార్డుల్లో:
చీజ 11 విజయాలు
BJP 3
BRS 3
స్వతంత్ర 1
AIMIM 1

# శివరాత్రి మహాజాతరకు 1200 మంది పోలీస్ బందోబస్తు



- ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా చర్యలు.
- పార్కింగ్,ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు.
- జాతరలో మహిళ రక్షణార్థం షీ టీమ్ బృందాలతో పహారా.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భీమేశ్వర ఆలయంలో జరుగు ఈనెల 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా జాతరకు వివిధ జిల్లాల నుంచి బందోబస్తూకు వచ్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి వేములవాడ పట్టణ పరిధిలోని మహారాజా ఫంక్షన్ హాల్ లో విధుల నిర్వహణపై దిశ నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేలా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 1200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.దేవస్థానం వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిరంతరం నిఘా పోలీస్ నిఘా ఉంచాలని,ఏదైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూంకు తెలియజేయాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఓపికతో సలహాలు , సూచనలు ఇస్తూ జాతరకు వచ్చే భక్తుల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని,ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జాతర విజయవంతం చేయాలన్నారు.భక్తజన సందోహం ఉన్నచోట దొంగతనాలు,చైన్ స్నాచింగ్ ఇతరనేరాలు జరుగకుండా అరికట్టేందుకు క్రైమ్ పార్టీలు నిరంతరం నిఘా ఉంచాలన్నారు.జాతరలో మహిళా రక్షణార్థం షీ టీం బృందాలు కూడా సివిల్ డ్రెస్ లలో విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనపడితే అధికారులకు తెలియజేయాలన్నారు.

**పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు..**

భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున జాతరకు భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని,ట్రాఫిక్ ,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ అవకుండా నియంత్రణ చేయాలన్నారు.జాతరకు వచ్చేవాహనాల ద్వారా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పట్టణంలో రూట్ మ్యాప్ లు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎస్పీ గారి వెంట ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్ లు,ఎస్.ఐ లు ,సిబ్బంది పాల్గొన్నారు.





# వేములవాడ పురపాలక సంఘం కౌన్సిలర్ల విజేతలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మొత్తం వార్డులు 28
కాంగ్రెస్:లి13
బిజెపి:లి 8లి
బిఆర్ఎస్:లి5
స్వతంత్రులు:లి2

1వ వార్డు సంగ హన్మవ్వ , కాంగ్రెస్
2వ వార్డు ఏనుగు జ్యోతి బిఆర్ఎస్
3వ వార్డు గుడిస సంతోష కాంగ్రెస్
4వ వార్డు తోట రాజు కాంగ్రెస్
5వ వార్డు వాసాల లావణ్య బిఆర్ఎస్
6వ వార్డు కాశ శ్రీనివాస్ కాంగ్రెస్
7వ వార్డు టైలర్ శ్రీనివాస్ స్వతంత్ర
8వ వార్డు మైలారం శ్రీనివాస్ బీజేపీ
9వ వార్డు రామతీర్థం మాధవి బిఆర్ఎస్
10వ వార్డు సిరిగిరి సంగీత కాంగ్రెస్
11వ వార్డు వెంగళ అనిత బిఆర్ఎస్
12వ వార్డు రామతీర్థపు కృష్ణవేణి కాంగ్రెస్
13వ వార్డు మూదపల్లి నీలమ్మ కాంగ్రెస్
14వ వార్డు తుమ్ మధు కాంగ్రెస్
15వ వార్డు పుల్కం రాజు కాంగ్రెస్
16వ వార్డు వంగల శ్రీనివాస్ బిజెపి
17వ వార్డు కొండ్లెపు ముత్యం బిజెపి
18వ వార్డు కొండ శేఖర్ కాంగ్రెస్
19వ వార్డు కుమ్మరి శిరీష స్వతంత్ర
20వ వార్డు కుమ్మరి శంకర్ బిజెపి
21వ వార్డు నరాల శేఖర్ బిఆర్ఎస్
22వ వార్డు ఇప్పపూల అజయ్ కాంగ్రెస్
23వ వార్డు బోనాల సాగరిక బిజెపి
24వ వార్డు అన్నారం శ్రీనివాస్ కాంగ్రెస్
25వ వార్డు కొక్కుల రాజు కాంగ్రెస్
26వ వార్డు మామిండ్ల అమర్య బిజెపి
27వ వార్డు రేగుల రేణుక బిజెపి
28వ వార్డు ప్రతాప హిమబిందు బిజెపి

















# 27 వార్డ్ కౌన్సిలర్ గా రేగుల రేణుక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో 27 వ వార్డ్ బీజేపీ అభ్యర్థి రేగుల రేణుక 474 ఓట్లు సాధించి ఘన విజయం సాధించారు సమీప అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ పై 100 ఓట్ల తేడాతో విజయం సాధించారు రేగుల రేణుక కుమారుడు రేగుల శ్రీకాంత్ మాట్లాడుతూ 27 వార్డ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ నాపై నమ్మకంతో మమ్మల్ని గెలిపించినందుకు పేరుపేరునా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు మరియు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ వేములవాడ బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.







# బాన్సువాడ లో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం

**బాన్సువాడ, ఫిబ్రవరి 13 ,నీలగిరి వార్త ప్రతినిధి.**

బాన్సువాడ పట్టణంలో జిల్లా రవాణా అధికారి ( డీటీవో) జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, స్థానిక సరస్వతి శిశు మందిర కళాశాలలో శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల, మత్తు పదార్థాల, నివారణపై శుక్రవారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు (ఏ ఎం వీ ఐ) కె. ఉదయ్ కుమార్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఏ ఎం వి ఐ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రత నియమావళిపై కరపత్రాలు పంపిణీ చేశారు.




# కామారెడ్డిలో భార్యాభర్తల విజయం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపాలిటీ చరిత్రలో కౌన్సిలర్లుగా భార్యాభర్తలు మొదటిసారి విజయం సాధించారు. ఇద్దరు కూడా బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేసి గెలుపొందారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 47వ వార్డులో గత మున్సిపల్ ఎన్నికల్లో గెరిగంటి స్వప్న పోటీ చేసి గెలుపొందారు. ఈ ఎన్నికల్లో సైతం ఆమె అదే వార్డు నుంచి మరోసారి పోటీ చేసి విజయం సాధించారు.స్వప్న భర్త గెరిగంటి లక్ష్మీనారాయణ 46వ వార్డులో పోటీ చేశారు. ఆ వార్డులో అధికార పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ కౌన్సిలర్ కన్నయ్యపై 400 ఓట్లకు పైగా భారీ మెజారిటీతో గెరిగంటి లక్ష్మీనారాయణ విజయ బావుటా ఎగురవేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భార్యాభర్తలు ఒకే పార్టీ నుంచి పోటీ చేయడం, అదికూడా పక్కపక్క వార్డుల్లో పోటీ చేసి బంపర్ మెజారిటీతో గెలుపొందడం గమనార్హం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన రెండు వార్డుల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



# బాన్సువాడ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బాన్సువాడ మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. 19 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 11, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఎంఐఎం 1, స్వతంత్రులు ఒకరు గెలుపొందారు. దీంతో కాసుల విజయ బాలరాజ్ ఛైర్మన్గా పదవీబాధ్యతలు చేపట్టనున్నారు.

**వార్డుల వారీగా వివరాలు ఇవే..**

1వ వార్డు నాశ్రీన్ బేగం(బీఆర్ఎస్), 2వ వార్డు జంగం రాజశేఖర్( కాంగ్రెస్), 3వ వార్డు ఫకీం (కాంగ్రెస్), 4వ వార్డు రుక్మిణి (కాంగ్రెస్), 5వ వార్డు కాసుల విజయ బాలరాజు (కాంగ్రెస్), 6వ వార్డు అంజుం బేగం (బీఆర్ఎస్), 7వ వార్డు సామల మానస(బీజేపీ), 8వ వార్డు దొనకంటి శ్యామల( కాంగ్రెస్), 9వ వార్డు పాశం ఆమని(బీజేపీ), 10వ వార్డు ఎరుకల నగేష్ (కాంగ్రెస్), 11వ వార్డు గడుముల లింగం (కాంగ్రెస్), 12వ వార్డు అంజా గౌడ్ (స్వతంత్ర), 13వ వార్డు ఖాలెక్ (కాంగ్రెస్), 14వ వార్డు నార్ల వసంత నందకిషోర్ (కాంగ్రెస్), 15వ వార్డు వాంకార్ రమేష్ (కాంగ్రెస్), 16వ వార్డు గజ్జల మహేష్(బీజేపీ), 17వ వార్డు ఫర్హానాస్( ఎంఐఎం),18వ వార్డు రేష్మ ఎజాజ్ (కాంగ్రెస్), 19వ వార్డు ఎండీ మక్బుల్ (బీఆర్ఎస్).ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా..బాన్సువాడ పట్టణంలోని కౌంటింగ్ హాల్ వద్ద పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌంటింగ్ పరిసరాల్లో పహారా కాశారు. అలాగే గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోని అనుమతించారు.



# “మహా“ జాతరకు సర్వం సన్నద్ధం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

- ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రసిద్ధ దక్షిణ కాశీ క్షేత్రం వేములవాడలో ఈ నెల 14, 15,16 తేదీల్లో మహాశివరాత్రి జాతర వేడుకలు వైభవోపేతంగా, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది.జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి, జాతర నిర్వహణలో పాల్గొంటున్న సంబంధిత శాఖల అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.జాతర గ్రౌండ్ పరిసరాలు, శివార్చన స్టేజ్, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన టాయిలెట్లు, చలువ పందిళ్లు, జల ప్రసాదం పంపిణీ కేంద్రాలు, క్యూ లైన్లు, త్రాగునీటి సదుపాయాలు, భీమేశ్వర దేవాలయం పరిసరాలు, భక్తులకు మార్గదర్శనం చేసే సూచిక బోర్డులు, షవర్స్, అదనంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్లు, కమాండ్ కంట్రోల్ రూమ్, తదితర ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. భక్తులకు అందిస్తున్న మౌలిక సదుపాయాలపై ఆరా తీసి, అవసరమైన చోట్ల తక్షణమే మెరుగుదల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. షిఫ్టుల వారీగా సిబ్బంది ఉండాలని అన్నారు. త్రాగునీటి సరఫరా, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు నిరంతరంగా అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. మహాశివరాత్రి జాతరను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలని కోరారు.పరిశీలనలో ఆర్డీఓ రాధాభాయి, ఈఓ రమాదేవి, డీఆర్డీఓ గీత, ఆర్ బి ఈఈ నరసింహ చారి, పంచాయత్ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ కిషోర్, సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఆలయ ఈఈ రాజేష్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ అన్వర్, ఇంట్రా ఈఈ సుమలత, తహసీల్దార్ జయంత్, తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి పీఠం దక్కేదెవరికో.. హంగ్ తో ఉత్కంఠ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు ఉత్కంఠ రేపాయి. ఏ పార్టీకి స్పష్టమైన ఆధిక్యత రాకపోవడంతో ఛైర్మన్ పీఠం దక్కేదెవరికోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.కామారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు ఉత్కంఠ రేపాయి. ఛైర్మన్‌గా ప్రచారం సాగిన అభ్యర్థుల వార్డుల్లోనే ఓటమి పాలువ్వడం, అక్కడ బీజేపీ అభ్యర్థి గెలవడం హాట్ టాపిక్‌గా మారింది. ఏ పార్టీకి స్పష్టమైన ఆధిక్యత రాకపోవడంతో ఛైర్మన్ పీఠం దక్కేదెవరికోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**అధికార పార్టీకి దెబ్బ..**

సాయంత్రం 4 గంటల సమయానికి కాంగ్రెస్ పార్టీ 19, బీజేపీ 16, బీఆర్ఎస్ 11, స్వతంత్ర అభ్యర్థులు 3 స్థానాల్లో గెలుపొందారు. మొదటి రౌండ్‌లో 32 వార్డులలో కాంగ్రెస్ 13, బీజేపీ 11, బీఆర్ఎస్ 5 స్థానాలు, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాల్లో గెలవగా రెండవ రౌండ్‌లో 17 వార్డుల్లో కాంగ్రెస్ 6, బీజేపీ 5, బీఆర్ఎస్ 6, స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానంలో గెలుపొందారు. అధికార పార్టీలో గెలుపు పక్కా అనుకున్న స్థానాల్లో భారీ ఓటమి చవిచూడటం చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు బీజేపీ 16 స్థానాలు గెలవడం, బీఆర్ఎస్ సైతం 11 స్థానాలు దక్కించుకోవడం చర్చనీయాంశంగా మారాయి. దాంతో కామారెడ్డి మున్సిపాలిటీని ఏ పార్టీ దక్కించుకోబోతుందన్న చర్చ సాగుతోంది.

**గెలిచిన అభ్యర్థులు వీరే..**

1 వ వార్డు గడ్డమీది మహేష్ (కాంగ్రెస్), 2వ వార్డు ధరావత్ మోతిలాల్ (కాంగ్రెస్), 3వ వార్డు షేక్ బబ్లూ (స్వతంత్ర), 4వ వార్డు షేక్ జావీద్ (కాంగ్రెస్), 5వ వార్డు తహసీన్ మున్నిసా, (కాంగ్రెస్), 6వ వార్డు నిట్టు గంగాధర్(కాంగ్రెస్), 7వ వార్డు ఫరీన్ కాతూన్ (బీఆర్ఎస్), 8వ వార్డు శ్రీధర్ రెడ్డి (బీజేపీ), 9వ వార్డు బండారి నరేందర్ రెడ్డి(బీజేపీ), 10వ వార్డు కాసర్ల మాధవి (బీజేపీ), 11వ వార్డు కాసర్ల రాణి (బీజేపీ), 12వ వార్డు కాసర్ల గోదావరి(బీఆర్ఎస్), 13వ వార్డు కొత్తపల్లి లలిత (కాంగ్రెస్), 14వ వార్డు రాంశెట్టి హర్షిత, (కాంగ్రెస్), 15వ వార్డు సూరోజు వనిత(కాంగ్రెస్), 16వ వార్డు యాదారం ప్రియాంక, (బీజేపీ), 17వ వార్డు లోలం శ్రీనివాస్, (బీఆర్ఎస్), 18వ వార్డు మీర్జా హఫీజ్ భేగ్(బీఆర్ఎస్), 19వ వార్డు భాను ప్రకాష్, (బీజేపీ), 20వ వార్డు కల్లెం సావిత్రి, (కాంగ్రెస్), 21వ వార్డు తాటి లావణ్య(కాంగ్రెస్), 22వ వార్డు హఫీజ్ సుల్తానా, (కాంగ్రెస్), 23వ వార్డు సుల్తానా బేగం, (కాంగ్రెస్), 24వ వార్డు మహమ్మద్ అబ్దుల్(కాంగ్రెస్), 25వ వార్డు దాకి అరవింద్, (బీజేపీ), 26వ వార్డు మోచి మధు, (బీజేపీ), 27వ వార్డు గోపు బాలమణి(బీఆర్ఎస్), 28వ వార్డు మామిండ్ల లక్ష్మణ్, (బీఆర్ఎస్), 29వ వార్డు మహ్మద్ అంజాద్, (కాంగ్రెస్), 30వ వార్డు సలీం ఫాతిమా(కాంగ్రెస్), 31వ వార్డు సయ్యద్ ఎజాజ్ హుసేన్, (బీఆర్ఎస్), 32వ వార్డు గ్యార అఖిల, (కాంగ్రెస్), 33 వ వార్డు కుంట లక్ష్మారెడ్డి(బీజేపీ), 34వ వార్డు ఆకుల సుజిత, (బీజేపీ), 35వ వార్డు భోజన్నగారి వినోద, (బీజేపీ), 36వ వార్డు కైరా రాహుల్ గౌడ్(బీజేపీ), 37వ వార్డు అర్కల ప్రభాకర్, (బీఆర్ఎస్), 38వ వార్డు ఇప్ప ఉమారాణి, (ఇండిపెండెంట్), 39వవార్డు మోటూరి శ్రీకాంత్(బీజేపీ), 40వ వార్డు సాహెబ్ నాగమణి, (ఇండిపెండెంట్), 41వ వార్డు కాళ్ల రాజమణి, (కాంగ్రెస్), 42వ వార్డు పెద్దబోయిన శ్వేత(బీజేపీ), 43వ వార్డు తోట వంశీకృష్ణ, (బీజేపీ), 44వ వార్డు ప్రీతి జైన్, (బీజేపీ), 45వ వార్డు పిట్ల వేణుగోపాల్ (బీఆర్ఎస్), 46వ వార్డు గెరిగంటి లక్ష్మీనారాయణ, (బీఆర్ఎస్), 47వ వార్డు గెరిగంటి స్వప్న(బీఆర్ఎస్), 48వ వార్డు ఫెరోజ్ సుల్తానా, (కాంగ్రెస్), 49వ వార్డు ఎండి ఇసాక్ షేరు(కాంగ్రెస్). గెలుపొందారు.



# 25 వార్డు కౌన్సిలర్ గా కోక్కుల బాలకృష్ణ ఘన విజయం

- 25 వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్ బాలకృష్ణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 25 వార్డు ప్రజలకు నమస్కారాలు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చినందుకు నా తరపున నా వార్డు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు 25 వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు నాకోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు ఇకముందు 24 గంటలు మీకు సేవ చేస్తానని మీ బిడ్డగా హామీ ఇస్తున్నాను ఇలాగే నాపై ఎల్లవేళలా ఆశీర్వాదం ఉంచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు నాతో నా వార్డ్ ప్రజలు సనుగుల సత్యం పద్మశాలి సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.







# 23 వార్డ్ కౌన్సిలర్ గా బోనాల సాగరిక శివ ఘన విజయం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో 23వ వార్డ్ బీజేపీ అభ్యర్థి బోనాల సాగరిక శివ 654 ఓట్లు సాధించి ఘన విజయం సాధించారు సమీప అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ పై 379 ఓట్ల తేడాతో విజయం సాధించారు బోనాల సాగరిక శివ మాట్లాడుతూ 23వార్డ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ నాపై నమ్మకంతో మమ్మల్ని గెలిపించినందుకు పేరుపేరునా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు మరియు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ వేములవాడ బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు మరియు నాతో పాటు బిజెపి నాయకులు తెలిపారు.







# కాంగ్రెస్ ఖాతాలో చేరిన ఎల్లారెడ్డి మున్సిపాలిటీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఉత్కంఠభరితంగా జరిగిన పోరులో చివరకు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ మేరకు మున్సిపాలిటీలో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించింది.

**గెలిచిన అభ్యర్థులు వీరే..**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 1వ వార్డు గాయత్రి(కాంగ్రెస్), 2వ వార్డు మహేశ్వరి(కాంగ్రెస్), 3వ వార్డు కౌసర్ ఉన్నీసా బేగం(కాంగ్రెస్), 4వ వార్డు దుంపల మంజుల (కాంగ్రెస్, 5వ వార్డు అట్కరి చంద్రయ్య (కాంగ్రెస్), 6వ వార్డు సయ్యద్ గఫార్ (కాంగ్రెస్), 7వ వార్డు భాగ్యవతి (కాంగ్రెస్), 8వ వార్డు సిద్ధి శ్రీధర్(స్వతంత్ర), 9వ వార్డు గాదె తిరుపతి (కాంగ్రెస్), 10వార్డు పద్మ శ్రీకాంత్ (కాంగ్రెస్), 11వ వార్డు లక్ష్మీ రామగళ్ల (బీఆర్ఎస్), 12 ఎరుకల దశరథం(కాంగ్రెస్).కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసులు పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు. పది వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధించగా.. బీఆర్ఎస్ఒక వార్డుకు పరిమితం అయింది. స్వతంత్ర అభ్యర్థి ఒక వార్డులో గెలుపొందగా.. బీజేపీ ఖాతా తెరవలేదు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ నరాల శేఖర్,ఇండిపెండెంట్ అభ్యర్థులు కుమ్మరి శిరీష-శ్రీనివాస్ ఆలె(ట్రైలర్) శ్రీనివాస్

- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- నరాల శేఖర్ కు మున్సిపల్ వైస్ చైర్మన్ ఇచ్చే అవకాశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల్లో విజయదంకా మోగించిన కాంగ్రెస్ పార్టీ లో చేరికల పర్వం కొనసాగుతుంది.. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ నరాల శేఖర్ ఇండిపెండెంట్ అభ్యర్థులు కుమ్మరి శిరీష శ్రీనివాస్, ఆలే(ట్రైలర్) శ్రీనివాస్ లు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి ప్రభుత్వ విప్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసం రోజు రోజుకు పెరుగుతోందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు ప్రజల మార్పు ఆకాంక్షకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. అభివృద్ధి, పారదర్శక పాలన, సంక్షేమ పథకాల సమర్థ అమలు వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు









# 10 వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ సిరిగిరి సంగీత శ్రీకాంత్ ఘన విజయం

- 10వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కౌన్సిలర్ సిరిగిరి సంగీత శ్రీకాంత్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని 10 వార్డు ప్రజలకు నమస్కారాలు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు సిరిగిరి సంగీత శ్రీకాంత్ నా తరపున నా వార్డు ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు 10 వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు నాకోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు ఇకముందు 24 గంటలు మీకు సేవ చేస్తానని మీ బిడ్డగా హామీ ఇస్తున్నాను ఇలాగే నాపై ఎల్లవేళలా ఆశీర్వాదం ఉంచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు నాతో నా 10 వార్డ్ ప్రజలకు నాయకులు కార్యకర్తలు తదితరులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# జగన్ ని కలిసిన తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో వైయస్సార్సీపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియచేసిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ తోట రామకృష్ణను రాష్ట్ర కార్యదర్శి గా నియమించిన సందర్భంగా బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి నాకు రాష్ట్ర పదవి నీ అప్పగించడం చాలా సంతోషకరం అని ఈ పదవి రావడానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు మరలా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేవరకు రాష్ట్రంలో శక్తి వంచనం లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



# పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న కూటమి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రైమరీ స్కూల్ నందు జరిగిన గణతంత్ర దినోత్సవం రోజు కూటమి నాయకులు పాఠశాల ప్లేయర్ మీటింగ్ సమావేశం ఉపయోగించే స్టేజికి సీలింగ్ చేయిస్తానని కూటమి నాయకులు హామీ ఇచ్చారు ఇచ్చిన హామీని నెరవేర్చిన కూటమి నాయకులు శుక్రవారం ఏఎంసీ డైరెక్టర్ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జొన్న బాలకృష్ణ పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో బుడిగిన రత్నం రాజు కొనకల్ల రాజేష్ గూడపాటి వంశి ఇంచార్జ్ హెచ్ఎం జే కళావతి పి వి శాస్త్రి పివి రవికుమార్ పాల్గొన్నారు.



# విజేతలో సరోజినీ నాయుడు జయంతి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి శ్రీ విజేత హై స్కూల్ లో శుక్రవారం సరోజినీ నాయుడు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు సరోజినీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు సరోజినీ నాయుడు జీవిత విశేషాలను వివరించారు. భారత జాతీయ కాంగ్రెస్ తొలి మహిళా అధ్యక్షురాలిగా, స్వాతంత్ర్య అనంతరం ఉత్తర ప్రదేశ్ కి తొలి మహిళా గవర్నర్ గా పనిచేసారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సాధారణ సర్వే మాత్రమే

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం లో జరిగే సర్వే గురించి ప్రజలకు ఆందోళన చెంద నవసరం లేదని తాళ్లపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు. పత్రికల్లో వచ్చిన వార్తకు స్పందించిన ఆమె సమాచారం సేకరించారు. రాజమహేంద్రవరం ఓ.ఎన్.జి.సి వారి సాధారణ సర్వే చేస్తూన్నామని అని ప్రతినిధి వెంకట్రావు వెల్లడించారు. భూమి లోపల వుండే ఖనిజాలు, నీటి నిల్వలు గ్యాస్, పెట్రోల్ వంటి వాటి అన్వేషణ కై ఈ సర్వే లు నిర్వహిస్తు ఉంటారని వెల్లడించారు. ఆయన తహశీల్ధార్ ను కలిసి సమాచారం అందించారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో మొత్తం 246 మంది అభ్యర్థులు హాజరవుగా 103 మంది అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగినది అని మానవతా చైర్మన్ రాంబాబు, అధ్యక్షులు ఫణి కిషోర్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మానవతా అధ్యక్షులు సూర్యనారాయణ, ఎంపీడీవో రాజ మనోహర్, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, ఈలి శరత్ కుమార్, మద్దిపాటి రమేష్,వడ్లమూడి రమేష్,ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా సభ్యులు వెంకట రత్నం, పాల్గొన్నారు. మొదట ఎంపీడీవో రాజు మనోహర్ మరియు జిల్లా అధ్యక్షులు కండేపు సూర్యనారాయణ శిబిరాన్ని ప్రారంబించారు. వివిధ కంపెనీల రూమ్ లను ఎంపీపీ, మండల చైర్మన్, అధ్యక్షులు ప్రారంబించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ ఊరు దాటి అందరూ ఉద్యోగం పొందాలని ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగం అంటూ చూడకుండా ప్రతీ అవకాశం తీసుకొని ఉద్యోగం పొందాలని కోరారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మానవతా సేవ మాత్రమే కాకుండా ఉద్యోగం కూడా ఇచ్చే జాబ్ మేళా నిర్వహించడం గర్వకారణం అన్నారు. జిల్లా బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ జోడాల వెంకట్ మాట్లాడుతూ పానసోనిక్ లో 11 అపోలో టైర్స్ లో 14, ఇసుజు మోటార్స్ లో 6, పహర్ప్వార్ ప్రైవేటు లో 5,మిరాకిల్ లో 6 కెఐఎంఎల్ లో 3 ఐహుందాయి మోబిస్ లో 7 యాక్ట్ లో 2 ఐసన్ ఎక్స్పీరియన్స్ లో 10 యాక్సిస్ బ్యాంక్ 12 లెన్స్ కార్ట్ 10 అపోలో ఫార్మసీ 21 బజాజ్ ఫిన్ కార్ప్ లో 10 టాటా ఎలక్ట్రానిక్స్ 19 జాయాలుకాస్ లో 10



ఎస్బీ మోటార్స్ 5 ఇండో ఎం.ఐ.ఎం 7 డెక్కన్ కెమికల్స్ 9 క్రిస్ ఫైనాన్స్ 37 ఐఎన్జెడ్ఐ 19 హుందాయి గ్లోవ్స్ 23 మొత్తం 103 మందికి జాబ్స్ అందించుట జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మానవతా రాష్ట్ర డెవలప్మెంట్ కన్వీనర్ బలుసు సత్యనారాయణ,సెక్రటరీ సూర్యచంద్రం,కన్వీనర్ కృపాకర్ రెడ్డి,కో చైర్మన్ నెల్లి చంద్ర శేఖర్ రెడ్డి,సభ్యులు కీర్తికుమార్,రాధాకృష్ణ,నాగరాజు,లక్ష్మణ రావు ,సభ్యులు,ఉద్యోగార్థులు పాల్గొన్నారు. అధ్యక్షులు ఫణి కిషోర్ మాట్లాడుతూ మరిన్ని కార్యక్రమాలు మానవతా సారధ్యం లో చేస్తాం అని అన్నారు.

# కర్నూల్ జిల్లా వైసిపి సోషల్ మీడియా వింగ్ సెక్రటరీ గా వినోద్ కుమార్ నియామకం

**మంత్రాలయం, ఫిబ్రవరి 12 నీలగిరి వార్త**



మంత్రాలయం:నా పై నమ్మకంతో కర్నూలు జిల్లా సోషల్ మీడియా వింగ్ లో మరోసారి అవకాశం కల్పించినందుకు నా శక్తి మేర తప్పకుండ పని చేస్తాననీ రాంపోగు వినోద్ కుమార్ తెలిపారు.నాకుఈ భాద్యతలు అప్పగించిన వైసీపీ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కిమంత్రాలయం శాసనసభ సభ్యులువై.బాల నాగిరెడ్డి , వైసిపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు వై.సీతారామి రెడ్డి,కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి, యువ నాయకులు వై.ధరణి ధర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇందులో భాగంగా ప్రత్యేకంగా పరోక్షంగానాకు ఈ భాద్యతకి సహకరించిన మండల అధ్యక్షులు భీమా రెడ్డి, జిల్లా కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి, మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య కు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీదుర్గాలమ్మకు శుక్రవారము విశేష పూజలు

**విశాఖ/మధురవాడ నీలగిరి వార్తా ప్రతినిధి ఫిబ్రవరి 13:**

గ్రేటర్ విశాఖ మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో మాఘమాసం కృష్ణ పక్షం ఏకాదశి శుక్రవారం సందర్భంగా ఉదయం అమ్మవారికి నిత్య అర్చనలతో ప్రారంభమై కుంకుమ, పుష్పార్చన పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మలు తదితరులు నిర్వహించి కర్పూర హారతి నీరాజన మంత్ర పుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం వేళలో పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించి నైవేద్యాలు, కర్పూర హారతి సమర్పించారు.గుణరంజన్ , కార్తికేయ ఆర్థిక సహకారంతో మూడు వందల మంది పేదలు, భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.ఉదయం రాజగోపాలరావు, వెంకట రత్నం దంపతుల సహకారంతో పులిహోర ప్రసాదం సమర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీదుర్గాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, దుర్గాశి సోంబాబు, ఆలయ సేవకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# సత్కళావాహిని నందు మహదేవ శంభో ఆశీస్సులతో మహాశివరాత్రి అన్నమాచార్య ఆరాధనోత్సవాలు భక్తులు అందరూ కి ఆహ్వానమని

- ఇ.వి. కృష్ణమాచార్యులు.

**కాకినాడ నీలగిరి వార్తా ప్రతినిధి ఫిబ్రవరి 13:**



కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక సత్కళావాహిని(భక్తిరస సంగీత సంస్థ) లో ఫిబ్రవరి 15 మహదేవ శంభో ఆశీస్సులతో మహా శివరాత్రి అన్నమాచార్య ఆరాధనోత్సవాల లో భాగంగా ఉదయం 9 గంటలకు “అన్నమాచార్య కీర్తనలు పోటీ“ (వయోపరిమితి లేదు)సాయంత్రం 4 గంటలకు “శివనామ సంకీర్తన గానం“ (ఆసక్తిగల కళాకారులచే) సాయంత్రం 6 గంటలకు “లలిత-విష్ణు సహస్రనామ పారాయణ“సాయంత్రం 6 గంటల 30 నిమిషాల నుండి రాత్రి 8 గంటల వరకు సత్కళావాహిని ఆధ్వర్యంలో “శివనామ సంకీర్తన - అన్నమయ్య సప్తగిరి సంకీర్తన“రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు “సంకీర్తన గానం“ (ఆసక్తిగల కళాకారులచే) రాత్రి 10 గంటల నుండి “సినీ భక్తిగీతాలాపన“ కార్యక్రమం జరుగునని అనంతరం బృందగానం రాత్రి 12 గంటలకు“లింగోద్భవ పూజ -దీపారాధన“ సత్కళావాహిని అధ్యక్షులు, మరియు కార్యవర్గం అభినందనలతో జరుగుతుందని అందరికీ ఇదే మా ఆహ్వానం అని పత్రికాపూర్వకంగా ఇ .వీ. కృష్ణమాచార్యులు సత్కళావాహిని వ్యవస్థాపకులు మాట్లాడుతూ తెలిపారు.

# ఘనంగా కైగాల సూర్యచంద్రరావు జయంతి వేడుకలు

**కొవ్వురు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి విద్యా దాత, స్థల దాత, గ్రామ ప్రథమ సర్పంచ్, కె.ఎస్.ఆర్ ప్రభుత్వ హైస్కూల్ స్థాపకులు కీ. శే. కైగాల సూర్యచంద్రరావ్ 137 వ జయంతి ని కె.ఎస్.ఆర్ ప్రభుత్వ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘ అద్వర్యం లో చేపట్టారు. ఈ కార్యక్రమానికి సూర్య చంద్రం కుమారులు రిటైర్డ్ ప్రొఫెసర్ కైగాల సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్కూల్ ఆవరణలో గల సూర్యచంద్రరావు విగ్రహానికి, స్కూల్ లో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశం లో పూర్వవిద్యార్థుల సంఘ ప్రతినిధులు పరస రాధా కృష్ణ, లయన్స్ క్లబ్ తదితర సేవా ప్రతినిధి మార్ని రామ్మూర్తి, స్కూల్ ప్రధానో పాద్యాయురాలు, ఎంఇఓ బాలామణి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గరగ శ్రీనివాస్ మారిశెట్టి సత్యనారాయణ, అడ్డాల డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు. సూర్య చంద్ర రావ్ పై వక్రుత్వపు పోటీలు నిర్వహించి వారికి ప్రైజ్ మని అందచేశారు. స్కూల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# రమణయ్యపేట అన్న క్యాంటీన్‌ను కమిషనర్ ఎన్.వి. సత్యనారాయణ ఆకస్మికంగా పరిశీలన

**కాకినాడ నీలగిరి వార్తా ప్రతినిధి ఫిబ్రవరి 13:**

రమణయ్యపేటలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి. సత్యనారాయణ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. క్యాంటీన్‌లో అల్పాహారం తీసుకుంటున్న ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, అందిస్తున్న ఆహార నాణ్యత, రుచి, పరిశుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద మరియు అవసరమైన వర్గాల కోసం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లు ప్రజలకు నిజమైన లబ్ధి చేకూర్చేలా నిర్వహించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ప్రతిరోజూ అందించే అల్పాహారం, భోజనం నాణ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.క్యాంటీన్‌లో వంటశాలను, నిల్వ గదులను, తాగునీటి సదుపాయాలను, పరిశుభ్రతను కమిషనర్ పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా, మెనూ ప్రకారం సమయానికి వడ్డించాలన్నారు. అలాగే క్యాంటీన్ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు.అల్పాహారం తీసుకుంటున్న లబ్ధిదారులు ఆహారం రుచిగా ఉందని, ధర తక్కువగా ఉండటంతో తమకు ఎంతో ఉపయుక్తంగా ఉందని కమిషనర్‌కు తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గమనించిన కమిషనర్, సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.





# కథాకథనంలో కనిపించని కెమిస్ట్రీ

## ఫర్వా లేదనిపించేలా ఫంకీ మూవీ




విష్వక్‌సేన్ వరుస సినిమాలతో అలరిస్తున్నప్పటికీ విజయం దక్కిన సినిమాలు తక్కువే. 'జాతి రత్నాలు'తో విజయాన్ని అందుకున్న దర్శకుడు కేవీ అనుదీప్ కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రమే 'ఫంకీ'. ఓ కొత్త దర్శకుడు. మంచి ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థలో అవకాశం అందుకుని రూ.4 కోట్లలో పూర్తి చేస్తానని చెప్పి 'ఫంకీ' అనే సినిమాని మొదలు పెడతాడు. ఆ బ్జడెట్ కాస్త రూ.40 కోట్లకు చేరినా సినిమా పూర్తి కాదు. దాంతో మంచి నిర్మాత (నరేశ్) ఒత్తిడికి గురై ఆస్పత్రిలో చేరాల్సి వస్తుంది. అది తెలుసుకున్న నిర్మాత కుమార్తె చిత్ర (కయాదు లోహార్) సినిమా బాధ్యతల్ని తీసుకుంటుంది. బడ్జెట్ పెరగకుండా దర్శకుడితో మూవీ చేయిస్తానని చెప్పి, రంగంలోకి దిగుతుంది. మరి అనుకున్న బడ్జెట్‌లోనే కోమల్‌తో సినిమాని పూర్తి చేయించిందా?అది పూర్తయ్యేలోపు ఆ ఇద్దరి మధ్య ఏం జరిగిందన్నదే చిత్రకథ. కథ కంటే ఇందులో నవ్వులే కీలకమని నిర్మాత నాగవంశీ ముందే ప్రేక్షకుల్ని సిద్ధం చేశారు. ఆయన చెప్పినట్టే అనుదీప్ మార్క్ పాత్రలు, సంభాషణలు ఈ సినిమాకి కీలకం. అయితే సినిమాకి కథ కూడా అవసరమే అనే విషయాన్ని 'ఫంకీ' అడుగడుగునా గుర్తు చేస్తుంది. సరైన కథంటూ లేకపోతే మిగతా హంగులు ఎన్ని ఉన్నా అవేవీ పెద్దగా ప్రభావం చూపించవని ఈ సినిమా మరోమారు నిరూపిస్తుంది. 'జాతిరత్నాలు'తో తెలుగు ప్రేక్షకులకు ఓ కొత్త రకమైన హాస్యాన్ని పరిచయం చేశారు అనుదీప్. అమాయకత్వం నిండిన పాత్రలు చేసే అల్లరి, ఆ పాత్రలు మాట్లాడుకునే విధానం నుంచి పండిన హాస్యం ప్రేక్షకులకు గమ్మత్తుగా అనిపించింది. అప్పట్నుంచి అనుదీప్ ప్రతి సినిమానీ అదే పంథాలో తెరకెక్కిస్తున్నారు. 'ఫంకీ'లో కొన్ని సంభాషణలు మినహా మిగతావేవీ సరైన ప్రభావం చూపించవు. కథ కూడా సినిమా రంగంతో ముడిపడింది కావడంతో, సంభాషణలు సినీ పరిశ్రమ వాతావరణం గురించి అవగాహన ఉన్నవాళ్లకు అర్థమవుతాయే తప్ప సామాన్య ప్రేక్షకులకు పెద్దగా కిక్ ఇవ్వవు. అతిథి పాత్రలు ఇందులో చాలానే ఉన్నాయి. అయితే, ఒకట్రెండు మినహా మిగిలివన్నీ కూడా బలవంతంగానే అనిపిస్తాయి తప్ప, పెద్దగా కథకు అవసరం అన్నట్టుగా అనిపించవు.సినిమాల్లో భావోద్వేగాలు ప్రధానం. అలాంటి సినిమాని తెరకెక్కించే దర్శకుడిని భావోద్వేగాలు, బంధుత్వాల గురించి అసలేమీ తెలియనివాడిలా చూపించడం కూడా అంతగా కుదరలేదు. కథానాయిక పాత్ర సినిమాలో కీలకం. చాలా సన్నివేశాల్లో ఆమె కనిపిస్తూ, అందంతో కట్టిపడేస్తుంది. కానీ ఆ పాత్ర మాత్రం కథపై పెద్దగా ప్రభావమే చూపించదు. నరేశ్, సంపత్‌రాజ్... ఇలా మరికొన్ని పాత్రలు మినహా మిగిలిన వారికి పెద్దగా ప్రాధాన్యం లేదు. అనుదీప్ బలం ఆయన మార్క్ సంభాషణలే. ఇందులోనూ అవే పనిచేశాయి. ఇందులోనూ ఓ కథ ఉందని అప్పుడప్పుడూ అనిపించినా, ఆ వెంటనే ఆగిపోయిన సినిమాలా కథ కూడా అక్కడే ఉంటుంది తప్ప ఎంతకీ ముందుకు సాగదు. పతాక సన్నివేశాల్లో నాయకానాయికలు ఒకరికొకరు ప్రేమని వ్యక్తం చేసుకోవడం, కథానాయకుడికీ, తల్లికీ మధ్య తీర్చిదిద్దిన భావోద్వేగాలు సినిమాకి కీలకం. విష్వక్‌సేన్ తన పాత్రని బాగా అర్థం చేసుకుని అందులో ఒదిగిపోయే ప్రయత్నం చేశారు. భీమ్స్ స్వరపరిచిన పాటలు బాగున్నాయి. చిత్రీకరణ కూడా మెప్పిస్తుంది. విజువల్స్ నాణ్యంగా ఉన్నాయి. అనుదీప్ ఇదివరకు తీసిన 'జాతిరత్నాలు' ఒక ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది.

# తమ్ముడి హల్దీ వేడుకను మిస్ అయ్యా

## ఇన్‌స్టాలో అల్లు అర్జున్ పోస్ట్



అల్లు అర్జున్ తమ్ముడు, టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ త్వరలోనే ఒక ఇంటివాడు కాబోతున్న విషయం తెలిసిందే. గత కొద్దిరోజులుగా అల్లు వారి ఇంట్లో పెళ్లి సందడి మొదలవ్వగా, తాజాగా జరిగిన శిరీష్ హల్దీ వేడుక సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే తన తమ్ముడి జీవితంలోని ఈ ముఖ్యమైన ఘట్టానికి అన్న అల్లు అర్జున్ హాజరుకాలేకపోయాడు. ప్రస్తుతం అట్లీ సినిమా షూటింగ్ పనుల్లో దేశం వెలుపల బిజీగా ఉండటం వల్లే బన్నీ ఈ వేడుకకు దూరంగా ఉండాల్సి వచ్చిందని తెలుస్తోంది.ఈ క్రమంలోనే అల్లు అర్జున్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశారు. తమ్ముడి హల్దీ ఫోటోను పోస్ట్ చేస్తూ.. 'ఐ మిస్డ్ బీయింగ్ హియర్' అంటూ తన ఆవేదనను వ్యక్తపరిచారు. శిరీష్ తన చిరకాల స్నేహితురాలు నయనికాను వివాహం చేసుకుంటున్న నేపథ్యంలో, ఈ జంటకు బన్నీ తన ప్రేమపూర్వక ఆశీస్సులు అందజేశారు. బన్నీ లేకపోయినా ఆయన భార్య స్నేహ రెడ్డి, పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా, రామ్ చరణ్ సతీమణి ఉపాసన తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.

# ఓటిటిలోనూ మనశంకర వరప్రసాద్ గారు దూకుడు

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్‌లలో సందడి చేసి రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం నెల రోజుల తర్వాత ఫిబ్రవరి 11న జీ5 వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. అక్కడ కూడా ఒక్క రోజులోనే రికార్డును సృష్టించింది.ఏకంగా 24 గంటల్లో 200 మిలియన్ల మినిట్స్‌ను సొంతం చేసుకుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ఇది ఓ కొత్త రికార్డ్ అని సంస్థ జీ5 సంస్థ వెల్లడించింది. థియేటర్‌లోనే కాదు.. ఓటీటీలోనూ మరిన్ని రికార్డులు తన ఖాతాలో వేసుకోవడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా రూ.375 కోట్లు వసూలు చేసి చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్ల సాధించిన చిత్రాల లిస్ట్‌లో చేరింది. ఈ విజయంపై చిరంజీవి గతంలో మాట్లాడారు. 'వెండితెర మీద నన్ను చూడగానే మీరు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే శక్తి. రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ, మీరు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం' అని అన్నారు. నయనతార హీరోయిన్‌గా కనిపించిన ఈ చిత్రంలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించి నవ్వులు పూయించారు.

# మెగాస్టార్ మనవళ్లకు నామకరణం

## శివరామ్, అన్వీరదేవిగా వెల్డించిన చిరు

మెగాస్టార్ చిరంజీవి ఇంట మరోసారి పండగ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఇటీవల తనయుడు రామ్ చరణ్ ఉపాసన దంపతులు కవల పిల్లలకు జన్మనివ్వగా.. ఈ పిల్లలకు నామకరణ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక అనంతరం మెగాస్టార్ చిరంజీవి స్వయంగా తన మనవడు, మనవరాలి పేర్లను సోషల్ మీడియా వేదికగా ప్రకటిస్తూ ఆ పేర్ల వెనుక ఉన్న లోతైన అర్థాన్ని అభిమానులతో పంచుకున్నారు. మెగా కవలలకు శివరామ్ కొణిదెల, అన్వీర దేవి కొణిదెల అనే పేర్లను ఖరారు చేసినట్లు ఆయన వెల్లడించారు. మనువడికి పెట్టిన 'శివ రామ్' అనే పేరు రెండు గొప్ప వ్యక్తిత్వాల కలయిక అని చిరంజీవి వివరించారు. తన అసలు పేరు శివ శంకర వరప్రసాద్‌లోని 'శివ' అనే పదం అంతర్గత శక్తికి, ఆధ్యాత్మికతకు ప్రతీక అయితే, రామ్ చరణ్‌లోని 'రామ్' అనే పదం ధర్మానికి, కరుణకు చిహ్నమని పేర్కొన్నారు. అలాగే మనవరాలికి పెట్టిన 'అన్వీర దేవి' అనే పేరు దైవిక శక్తికి రూపమని, కనకదుర్గమ్మ తల్లి దీవెనలతో పెట్టిన ఈ పేరు భయం లేని తనాన్ని, అచంచలమైన ధైర్యాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు. అపరిమితమైన ఆనందంతో ఈ పేర్లను ప్రకటిస్తున్నామని, కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న ఈ చిన్నారులకు అందరి దీవెనలు ఉండాలని చిరంజీవి ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది.






# రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు

బాలీవుడ్ ప్రముఖ నటుడు రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. రణ్‌వీర్‌ను, అతడి దగ్గర పనిచేస్తున్న వారినీ చంపేస్తానని బిష్ణోయ్ అనుచరుడి పేరుతో ఓ దుండగుడు హెచ్చరించాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టిని కూడా ఇదే తరహాలో బెదిరించాడు. ఈ మేరకు వాట్సాప్‌లో ఓ ఆడియో సందేశం పంపించినట్లు సమాచారం. ఈ బెదిరింపు సందేశంతో బాలీవుడ్ లో కలకలం రేగుతోంది. తనను తాను బిష్ణోయ్ అనుచరుడిగా పేర్కొంటూ హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. తన డిమాండ్లను అంగీకరించకపోతే ఆ సెలెబ్రిటీలతోపాటు వారి సిబ్బందినీ హత్య చేస్తామని హెచ్చరించాడు. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండి పోయేలా హత్య జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు. 'రణ్‌వీర్ సింగ్.. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండిపోయేలా నిన్ను హత్య చేస్తాం. నువ్వు మా బెదిరింపులను లెక్క చేయకపోగా మిగతా వారికీ ఉచిత సలహాలు ఇస్తున్నావు. పోలీసులకు ఫిర్యాదు చేసేలా వారిని ప్రోత్సహిస్తున్నావు. నువ్వు కూడా ఓ కంప్లెయింట్ చేసినట్టున్నావు. పర్వాలేదు. ఇక నీకు మామూలుగా చెప్పం. నీ దగ్గర ఎవరెవరు పనిచేస్తున్నారు.. వారు ఎప్పుడు వస్తారు, ఎప్పుడు వెళతారు..? వారి కుటుంబాలు ఎక్కడ ఉంటున్నాయనే వివరాలు మొత్తం మా దగ్గర ఉన్నాయి. వారితో మొదలు పెడతాం. ఒక్కొక్కరినీ టా÷-గ్గ్÷ట్ చేసి చంపేస్తుంటే అప్పుడు నీకు తెలిసివస్తుంది. నీకు ఇంకా టైమ్ ఉంది. హత్యలు మొదలయ్యేలోపే మేలుకో' అంటూ దుండగుడు తన ఆడియో సందేశంలో బెదిరించాడు.




# ఓటిటిలో కాదు.. నేరుగా థియేటర్లకే

## మార్చి 6న సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని విడుదల

నటుడు శివాజీ వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన స్వీయ నిర్మాణంలో శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందిన తాజా చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' విడుదల విషయంలో ఆసక్తికర మలుపు చోటుచేసుకుంది. మొదట ఈ సినిమాను నేరుగా ఓటీటీలో విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, చివరి నిమిషంలో థియేట్రికల్ రిలీజ్ వైపు మళ్లింది. ఈ చిత్రంలో శివాజీకి జోడీగా సీనియర్ నటి లయ నటించారు. ప్రారంభంగా ఈ సినిమానుఈటీవీ విన్ వేదికగా ఫిబ్రవరి 12 నుంచే స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగా ప్రమోషన్లు కూడా నిర్వహించారు. అయితే ట్రైలర్‌కు వచ్చిన స్పందన, ప్రేక్షకుల ఆసక్తి దృష్ట్యా చిన్న తెరపై కాకుండా ముందుగా వెండితెరపైకి తీసుకురావాలనే నిర్ణయానికి మేకర్స్ వచ్చారు. దీంతో ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 6న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'వచ్చే నెల 6న థియేటర్స్‌లో కలుద్దాం' అంటూ శివాజీ సోషల్ మీడియాలో పోస్టు చేయడం ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ప్రేక్షకుల డిమాండ్ మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఇక ఈ సినిమాకు సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించగా, రోహన్, ప్రిన్స్, అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంగీతాన్ని రంజిన్ రాజ్ అందించారు. నటుడు, నిర్మాత బండ్ల గణెశిష్ ప్రత్యేకంగా 'పాయా పాయా' పాటను రూపొందించడం ఈ చిత్రానికి మరింత హైలైట్‌గా నిలిచింది.మొదట ఓటీటీ రిలీజ్‌గా ఎ÷-లాన్ చేసిన ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.